సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ..
కొత్తగూడెం అర్బన్, కొత్తగూడెం క్రైమ్, పాల్వంచ రూరల్, అశ్వారావుపేట రూరల్
నోట్ : అనుభవం కలిగిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.
భద్రాద్రి కొత్తగూడెం సూర్య బ్యూరో,సెల్ : 9704743255

సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




సోమవారం 25, నవంబర్ 2024 8 పేజీలు

### అక్రమంగా నిల్వ ఉంచిన

# ఇసుక సీజ్..

పినపాక, సూర్య (మేజర్ న్యూస్)- గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పినపాక మండల పరిధిలో ఇసుక మాఫియా పెట్రేగిపోయింది. గత పాలకుల రాజకీయ అండతో చోటా మోటా నేతల సైతం ఇసుక అక్రమ రవాణాలో గత ప్రభుత్వ హయాంలో ఆరితేరిపోయారు.మండలంలో గోదావరి తీర ప్రాంతం ఎక్కువగా ఉండటంతో కొందరు ఇసుకాసురులు పగలు రాత్రి తేడా లేకుండా అక్రమంగా ఇసుకను తరలించడంలో తలమునకలై ఉన్నారు.ప్రభుత్వ మారిన ఈ అక్రమ ఇసుక దందా ఆగటం లేదని ప్రజలు అంటున్నారు.ఈ క్రమంలో రెవిన్యూ శాఖ అధికారులు అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను సీజ్ చేసి ఇసుక మాఫియా కు చెక్ పెట్టే పనిలో ఉన్నారు.ఈ సంఘటన పూర్వాపరాలలోకి వెళితే పినపాక మండల పరిధిలో గల బిటిపిఎస్ ప్రహరీ గోడకు ఆనుకొని గుర్తు తెలియని వ్యక్తులు నిల్వ చేసిన ఇసుకను తాసిల్దార్ అద్దంకి నరేష్ ఆదేశాల మేరకు మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ ఆదివారం ఉదయం సీజ్ చేశారు.

- అక్రమ ఇసుక దందా పై రెవెన్యూ అధికారులు కొరడా...
- చేగర్షల గ్రామపంచాయతీలో ఉన్న ఆ 4 టిప్పర్ లారీలు ఎక్కడివి...?



2లో





## జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల ప్రక్రియను వేగవంతం చేస్తాం

మంత్రులు పొంగులేటి,తుమ్మల హామి

8లో

స్థంభాద్రి జర్నలిస్ట్ సోసైటికి మంత్రుల అభినందనలు




## సర్వే డేటా ఎంట్రీ కీలకం..

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

7లో

### పోలీసు కుటుంబాలు ఆరోగ్యాల పట్ల

## జాగ్రత్తలు వహించాలి

ఆరోగ్య శిబిరంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను



2లో

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) : ఇల్లందు సబ్ డివిజన్ పోలీసులు వారి వారి కుటుంబాలు ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని డి.ఎస్.పి చంద్రబాను కోరారు. ఇల్లందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు,సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు స్థానిక అయిత ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన మెగా వైద్య శిబిరం లో ఆయన మాట్లాడారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఇల్లందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణంలోని అయిత ఫంక్షన్ హాలు నందు సబ్ డివిజన్లో పనిచేసే పోలీసు అధికారులు మరియు సిబ్బందికి మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్పి పేర్కొన్నారు.

### రోటరీ క్లబ్ సహకారం...

## పోలీసులు అప్యాయత..

- వెరసి ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం
- మన్యంలో ఎస్పీ రోహిత్ రాజ్ ప్రయాణం

2లో




అశ్వాపురం సూర్యా మేజర్ న్యూస్ : నక్సలైట్ ప్రభావిత ప్రాంతాల్లో 10 కిలో మీటర్లు ద్విచక్ర వాహనంపై తిరిగారు... ఎలాంటి భయం భక్తి లేకుండా తనదైన శైలిలో మన్యం ప్రజల మనస్సుల్లో చోటు దక్కించుకున్నారు... వారి బాగోగులు, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరిని పలకరించి తాను మీ వాడినేనని వారిలో మనో ధైర్యాన్ని నింపారు... అదివాసీ ప్రజల సంక్షేమమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమని చేసి చూపించారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్. అదివారం అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని వేములూరు అనే ఆదివాసీ గ్రామ ప్రజలకు భద్రాచలం రోటరీ క్లబ్ వారి సహకారంతో తమ శాఖ అప్యాయతను కూడా జోడించి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి వారికి సేవలందించారు.



### విద్యార్థులు కష్టపడి చదివి

## ఉన్నత శిఖరాలకు చేరాలి

2లో

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) : విద్యార్థులు చిన్నప్పటి నుంచే మంచి ఆలోచనలతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, తద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చేందుకు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం పాల్వంచలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేసి విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వసతి గృహ ఉపాధ్యాయులు,సిబ్బందికి తగు సూచనలు చేశారు.

# పోలీసు కుటుంబాలు ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలి





మొదటి పేజీ తరువాయి

ఈ వైద్య శిబిరంలో ఈసిజీ, గైనకాలజీ, బీపి, షుగర్, దంత సమస్యలు, కళ్ళ పరీక్షలు, ఆర్థోపెడిక్, యురాలాజీ, ఫిజియోతెరపి, గుండె సంభంధిత పరీక్షలు మరియు రక్త పరీక్షలు చేసే విధంగా నిపుణులైన వైద్యులు చేత ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చంద్రభాను తెలియజేశారు. పోలీస్ శాఖలో భర్తీ అయినప్పుడు కఠినమైన శిక్షణతో,పూర్తి శారీరక సామర్థ్యంతో,ఆరోగ్యంగా శిక్షణా కేంద్రాల నుండి ప్రజలకు సేవలు అందించడానికి బయటకు రావడం జరుగుతుందన్నారు.ఆ తర్వాత విధులలో చేరినప్పటి నుండి నిత్యం శాంతి భద్రతల పరిరక్షణతో పాటు,ప్రజలకు సేవలందిస్తూ పోలీసులు విశ్రాంతి లేని జీవితాన్ని గడపాల్సి వస్తుంది అన్నారు.చాలా సందర్భాల్లో నిద్రాహారాలు మాని విధులు నిర్వర్తించాల్సి వస్తుందని,అందుమూలంగా పోలీసు అధికారులు మరియు సిబ్బంది యొక్క ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం ఏర్పడుతుందని అన్నారు. పోలీసులు అప్పుడప్పుడు కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితి సరిగా లేనప్పుడు కూడా తప్పనిసరిగా విధులు నిర్వర్తించాల్సి వస్తుందని అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో సబ్ డివిజన్లో పనిచేసే పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా నిత్యం ప్రజలకు వైద్య సేవలందిస్తూ,తాము అడగగానే పోలీస్ కుటుంబాలకు కూడా వైద్య చికిత్సలు చేయడానికి విచ్చేసిన వైద్య బృందానికి కూడా ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.వైద్య వృత్తి కూడా చాలా బాధ్యతాయుతమైన వృత్తి అని కొనియాడారు.అనంతరం ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులందరినీ శాలువాలు,మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సిఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి సీఐ సురేష్,గుండాల సీఐ రవీందర్, ఎస్సైలు రతీష్, రాజమౌళి,శ్రీకాంత్,నాగుల్ మీరా,సూర్య మరియు పట్టణంలోని ప్రముఖ వైద్యులయిన హర్షవర్ధన్, రవి తేజస్వి, సాయి చరిష్మ, రామ్ నివాస్, అశోక్ కుమార్ లు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ సహకారం... పోలీసులు అప్యాయత....







మొదటి పేజీ తరువాయి

దీంతో చుట్టూ పక్కల మనుబోతులగూడెం, మల్లయ్య గుంపు, అయితయ్య గుంపు, సంతోష్ గుంపు, నాగేశ్వరరావు గుంపు, గుండ్ల మడుగు వలస గొత్తి కోయ గ్రామాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించారు. మొత్తం ఏడు గొత్తి కోయ గ్రామాల నుంచి సుమారు 400 కుటుంబాలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. నిపుణులైన వైద్యులచే చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం అక్కడున్న యువతకు వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం జిల్లా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ – ఛత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దు గ్రామాల్లోని ఆదివాసీ ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని కూడా పోలీసుల అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వాతావరణంలో మార్పుల కారణంగా దోమలు అధికమై మలేరియా, డెంగ్యూ లాంటి విష జ్వరాలు ప్రబలే ప్రమాదముండటంతో ప్రతి ఒక్కరు తమ చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నిషేధిత సీపీఐ మావోయిస్టులు తమ మనుగడ కోసం ఆదివాసీ ప్రాంతాలను అభివృద్ధి చెందకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత మావోయిస్టులకు సహకరించవద్దని, మావోయిస్టుల గురించి ఏదైనా సమాచారం తెలిపే వెంటనే ఇక్ఫాల్ చేయాలని కోరాడు గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతీ, యువకులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకొని తమ తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ మెడికల్ క్యాంపు ఏర్పాటుకు సహకరించిన రోటరీ క్లబ్ వారికి, వైద్య బృందానికి అశ్వాపురం పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందించిన వైద్యులను సన్మానించారు. అనంతరం వైద్య శిబిరంలో పాల్గొన్న వారితో ఎస్పీ సహపంక్తి భోజనం చేసి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం మారుమూల గ్రామాలైన మనుబోతులగూడెం, మల్లయ్య గుంపు, గొత్తి కోయ గ్రామాలను ఎస్పీ సందర్శించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి, ఎస్ఐలు తిరుపతిరావు, రవూఫ్, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్, భద్రాచలం బాలాజీ వైద్య బృందం, మణుగూరు ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ సునీల్ కుమార్, అశ్వాపురం ప్రభుత్వ వైద్య అధికారిని డాక్టర్ సంకీర్తన, నిరంజన్ రెడ్డి, కంటి వైద్య నిపుణులు,పవన్, స్థానికులు ఎస్ కే టి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి విచ్చే శ్వరరావు, కొర్లకుంట రాంబాబు చౌదరి, గ్రామస్తులు శివాజీ, శివ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలి





మొదటి పేజీ తరువాయి

విద్యార్థినులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. విద్యార్థులకు వేడి నీరును అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వసతి గృహంలో బాలికలకు అందిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారిని దాసరి అనసూయ, ఏఎస్సి డబ్ల్యూ ఓ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక సీజ్..

మొదటి పేజీ తరువాయి

అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కింగ్ చేసిన ఇసుకను ఎటువంటి అనుమతులు పొందకుండా రోడ్డు కాంట్రాక్ట్ పనులకు, ఇతర నిర్మాణాలకు వినియోగించిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుక నిల్వ ఉంచిన వారు, ఇసుక నిల్వకు సంబంధించిన ఆధారాలు ఉంటే తాహాశిల్దార్ కి సూచించాలన్నారు.

## అక్రమ ఇసుక రవాణాకి అడ్డుకట్టపడేనా...?

పినపాక మండలంలో అక్రమ ఇసుక దందాకు పెట్టింది పేరు. ప్రస్తుతం మండలంలో గోదావరి నుండి అక్రమంగా ఇసుకను భారీ యంత్రాలతో ఒడ్డుకు తరలించి సమీపాన ఉన్న ఇసుక స్టాక్ యార్డ్ లకి చేరవేస్తున్నట్టు మండలంలో గుసగుసలు వినపడుతున్నాయి.చేగర్శల గ్రామపంచాయతీలో అక్రమ ఇసుక దందాకు వినియోగిస్తున్న టిప్పర్ లారీలు నిలిపి ఉంచుతున్నారని సమీప ప్రజలు అంటున్నారు. అర్ధరాత్రి అక్రమంగా గోదావరిలో ఇసుక తవ్వకాలు జరుగుతున్న ఈ దందాపై స్థానిక రెవిన్యూ అధికారులు దృష్టి సారిస్తే ఈ అక్రమాలను నిలువరించే అవకాశం ఉందని ప్రజలు కోరుతున్నారు.రెవిన్యూ శాఖ అధికారులు అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక సీజ్ చేసిన ఘటన ఇసుక దందా అక్రమార్కులకు వణుకు పుట్టించింది. గత ప్రభుత్వ హయాంలో రెవిన్యూ అధికారులు ఎప్పుడు ఇసుక అక్రమాల వైపు కన్నెత్తి చూడలేదు. ప్రస్తుత ప్రభుత్వంలో ఎటువంటి రాజకీయ ఒత్తిడి లేకుండా నిక్కచ్చిగా పనిచేస్తున్న రెవెన్యూ అధికారులను ప్రజలు ప్రశంసలతో ముంచేత్తుతున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) :** చర్ల మండల కేంద్రంలోని చర్ల ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం పిఏసిఎస్ ఛైర్మన్ పరుచూరి రవికుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్మి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని వారికి ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. రెండులక్షల రూపాయల వరకూ ఋణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సిఈఓ జిలానీ, పాలకవర్గ సభ్యులు, వ్యవసాయ విస్తరణ అధికారి కీర్తి, రైతులు పాల్గొన్నారు.

# నేడు కొత్తగూడెంకు రాష్ట మంత్రి తుమ్మల

## కూనంనేనితో కలిసి రూ.1.50కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## రూ.4కోట్లతో నిర్మించిన గ్రంధాలయ భవనం ప్రారంభోత్సవం



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం కొత్తగూడెంలో పర్యటించను న్నారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి చుంచుపల్లి మండలం నందతాండ నుంచి హౌసింగ్ బోర్డు కాలనీ, రాందాస్ తండా, బంజారా కాలనీ మీదుగా వికలాంగుల కాలనీవరకు రూ. 1.50కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు ఉదయం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం రూ. 4కోట్లతో నిర్మించిన నూతన జిల్లా గ్రంథాలయాన్ని వారి ప్రారంభించనున్నారు. అనంతరం పలు ప్రైవేటీ కార్యక్రమాల్లో వారు పాల్గొననున్నారు.

# గుండెపోటుతో సెర్ప్ ఉద్యోగి వెంకటనారాయణ మృతి

**ఆళ్ళపల్లిబీసూర్య (మేజర్ న్యూస్)** మండల పరిధిలోని మర్కోడు గ్రామానికి చెందిన తాళ్లపల్లి వెంకటనారాయణ(65) శనివారం అర్ధరాత్రి గుండెపోటు రావడంతో మృతిచెందాడు. ఆళ్లపల్లి మండలంలో సెర్ప్ ప్రాజెక్ట్ స్టార్టింగ్ లో జె.ఆర్.పి గా విధులు నిర్వహించి,తధానంతరం లక్ష్మీదుర్గ గ్రామ సంఘం లో వి.వో.ఎ గా విధులు నిర్వహిస్తూ, సెర్ప్ ప్రాజెక్ట్ లో ఉత్సాహంగా పనిచేస్తూనే, తన అనుభవాలను, నిరుపేదలకు పంచుతూ, మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు ఎంతో కృషి చేశారు.వెంకటనారాయణ అకాలమరణం మార్కోడుతదితర గ్రామాల క్లస్టర్ లకు తీరని లోటు అని ఎపిఎం రామ్ కుమార్ అన్నారు.వెంకటనారాయణ భౌతిక కాయాన్ని సందర్శించి కుటుంభ సభ్యులకు సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు.

# ప్రభుత్వంపై బిఆర్ఎస్ బిజెపి చేస్తున్న నిరాధారణ ఆరోపణలు మానుకోవాలి

**ఉనికి కాపాడుకునేందుకే రెండు పార్టీలు ప్రభుత్వంపై అబాండాలు**

**అభివృద్ధి సంక్షేమాన్ని సమాంతరంగా అమలు చేస్తున్న ప్రభుత్వం**

**కోదండరాం నేతృత్వంలో ఉద్యమకారులకు తగిన గుర్తింపు లభిస్తుంది**

**తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు**



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్, బిజెపి, పార్టీలు ప్రభుత్వం పై నిరాధారణ ఆరోపణలు చేస్తున్నాయని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు అన్నారు. తెలంగాణ జన సమితి సభ్యత నమోదు కార్యక్రమం లో భాగంగా ఆయన ఆదివారం చంద్రుగొండ మండలంలో నిర్వహిస్తున్న సభ్యత నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం సారధ్యంలో చేపట్టిన తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందన్నారు. సాధ్యమైన తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాల, పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టి పది సంవత్సరాలు ప్రజా పాలన గాలికి వదిలేసారన్నారు. ఇప్పుడు కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల్లోనే చెప్పిన ప్రతి హామీని అమలు చేస్తూ ముందుకు వెళ్తుందన్నారు. ఓవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమాన్ని సమాంతరంగా అమలు చేస్తూ రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్నారని. అది జీర్ణించుకోలేకనే బిఆర్ఎస్, బిజెపి, పార్టీలు నిరాధారణ ఆరోపణ చేస్తూ తమ పార్టీల ఉనికిని కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకుండా తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందన్నారు. బిఆర్ఎస్, బిజెపి, లోపాయికారీ ఒప్పందంలో భాగంగా ప్రభుత్వాన్ని బదలాం చేయాలని చూస్తున్నారని. వీరి ప్రయత్నాలను తెలంగాణ రాష్ట్ర ప్రజలు కూడా విశ్వసించడం లేదన్నారు. పది సంవత్సరాల కాలంలో ఉద్యమకారులను పట్టించుకోని బిఆర్ఎస్ పార్టీ నేడు ఉద్యమకారులు గుర్తొస్తున్నారా అంటూ ప్రశ్నించారు. త్వరలోనే తెలంగాణ స్వరాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులందరికీ పెన్షన్లు, ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ ఇల్లు, అమలు చేసే విధంగా ప్రొఫెసర్ కోదండరాం ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు నియోజకవర్గ కోఆర్డినేటర్ షేక్ నబీ సాహెబ్, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు దేవదానం, చంద్రుగొండ మండల కోఆర్డినేటర్ ఈసుబ్ మియా పటాన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక గాంది గెలుపు పట్ల సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** 4 లక్షల 8 వేల 36 ఓట్ల అత్యధిక మెజార్టీతో కేరళలో జరిగిన పార్లమెంటు ఉప ఎన్నికలలో ప్రియాంక గాంధీ సాధించిన విజయం పట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, మహిళా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గాలి పల్లి స్వరూప ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూరగాయల మార్కెట్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఒకరికి ఒకరు తినిపించుకుని నాయకురాలు గెలుపు పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రియాంక గాంధీ ఈ నెలలో జరిగినటువంటి కేరళ రాష్ట్రం లోని వాయు నాట్ పార్లమెంట్ ఉప ఎన్నికల్లో పోటీ చేసిన ప్రియాంక గాంధీ 4 లక్షల ఎనిమిది వేల 36 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించడం జరిగిందని, ఆమెకు వచ్చినటువంటి మొత్తం ఓట్లు ఆరు లక్షల 47 వేల ఎనిమిది వందల నలభై నాలుగు ఓట్లు రావడం జరిగిందని, సోదరుడు రాహుల్ గాంధీ కంటే ఎక్కువ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ గెలవడంతో ప్రియాంక గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా పార్టీని బలోపేతం చేసి 2028లో సంవత్సరంలో సెంట్రల్ లో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తేవడానికి ప్రియాంక గాంధీ ముఖ్య పాత్ర పోషిస్తున్నదని ఈ విషయంలో కార్యకర్తలకు ఎలాంటి సందేహం అక్కర లేదన్నారు.రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడానికి ప్రియాంక గాంధీ ముందుండి నడిపిస్తారని, వారి అడుగుజాడల్లో మనందరం కూడా కలిసికట్టుగా పనిచేసి గొప్ప విజయాన్ని దేశానికి కాంగ్రెస్ పార్టీకి అందించాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ మాజీ లీడర్ సుదర్శన్ కోరి వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి,ఇల్లందు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ, పట్టణ ఉపాధ్యక్షుడు సైదా మియా, సీనియర్ నాయకులు బడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, మాజీ వర్డ్ కౌన్సిలర్ కమల్ కోరి, శంకర్, రామగిరి పరమేష్, చెంచమ్మ, మడుగు వెంకటలక్ష్మి, బాదావత్ సరోజ, రేయాన్ అనిత, జిల్లా నాయకురాలు కమలమ్మ. సునీత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరిలో దయా గుణం ఉండాలి

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)** ఏ కులం వారైనా కష్టా ల్లో ఉన్నప్పుడు వారిని ఆదుకునే దయాగుణం ప్రతి ఒక్కరిలో ఉం డాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూ నంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని అయ్య ప్ప లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్ సమీపంలో నిర్వహించిన కమ్మ సేవా సంఘ వనభోజన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి మనిషిలోనూ రక్తం ఉంటుం దని ఆ రక్తం ఏ దేశం వాడికైనా పనికి వస్తుందని అలాంటప్పుడు మానవుల్లో కుల,మత, ప్రాంతీ య భేదాలు అవసరంలేదని పే ర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ సంఘ భవిష్యత్తు కోసం అడు గులు వేసినప్పుడే ఆయా సంఘా లు బలోపేతం అవుతాయని ఆ యన పేర్కొన్నారు. పాల్వంచలో కమ్మ సేవా సంఘం భవిష్యత్తు ప్రణాళికతో సుమారు రెండు ఎకరాల స్థలాన్ని సేకరించడం అభినందనీయమన్నారు. భవన నిర్మాణానికి తన వంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పా రుపల్లి రమేష్, మున్సిపల్ కమి షనర్ కొడారు సుజాత, జెన్కో ట్రైనింగ్ సెంటర్ చీఫ్ ఇంజనీర్ కే శ్రీనివాస బాబు, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చై ర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్య నారాయణ (చిన్ని), బాలోత్సవ్ మాజీ కన్వీనర్ డాక్టర్ రమేష్ బా బు, జడ్పీ మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, పంచాక్షరయ్య ఫౌండేషన్ కన్వీ నర్ తుళ్లూరి పంచాక్షరయ్య, కమ్మ సంఘం జిల్లా నాయకులు బిక్కసాని నాగేశ్వరరావు ,కోనేరు పూర్ణచంద్రరావు, కమ్మ సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు పలువురు ప్రముఖులు పాల్గొన్నా రు సుమారు 5వేల మంది హాజ రయ్యారు.

# ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రాత్రి 9 గంటలకు పట్టణంలోని వివిధ ప్రాంతాలలో నివసించే యాచకులు, పేదలకు దుప్పట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ శీతల కాలం కావడంతో గత వారం రోజుల నుండి ఇల్లందు పట్టణంలో చలి తీవ్రత పెరగడంతో రోడ్డు సైడ్ జీవనం కొనసాగించే యాచకులు, పేదలు గన్ని బ్యాగులు ప్లాస్టిక్ కవర్లు కప్పుకొని చలికి వనకడం ఇలాంటి వారిని తరచుగా మనం చూస్తూనే ఉంటాం. అలాంటి వాళ్లు పడే బాధలు వర్ణనాతీతం. అందుకే మేము వారి ఇబ్బందిని గుర్తించి ఇల్లందు ఆర్యవైశ్య సంఘం సభ్యులు అందరం కలిసి వాహనాలపై తిరుగుతూ చలి తీవ్రతకు ఇబ్బంది పడే వారిని గుర్తించి వారికి ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేసామని తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతలుగా తేలుకుంట్ల రజనీకాంత్, సంకా శ్యామ్, వాసవి క్లబ్ సభ్యులు పుల్లూరు సతీష్ కుమార్, యెలుగూరి మధుబాబు, సైఫా రాజశేఖర్ ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. సుమారు వీటి విలువ పదివేల రూపాయలు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, కండె రమేష్, యువజన సంఘం అధ్యక్షులు నరేంద్రుల అను, గంధె సురేష్, తాటిపల్లి సుబ్బారావు, అర్వపల్లి గణేష్, రామిడి శంకర్, బోనగిరి రమేష్, గౌరిశెట్టి నగేష్, చందా నాని, జొన్నల ఉపేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్మ వారి ఆత్మీయ సమ్మేళనం,వన సమారాధన

**ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు,మహిళలు**






**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** మండల కేంద్రం జూలూరుపాడు కమ్మ సామాజిక వర్గ ప్రజలు కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం వన సమారాధన,ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. గ్రామంలోని రామాలయం వద్దకు ఉదయాన్నే చేరుకుని డీజే పాటలతో కోలాటాలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు.ప్రధాన రహదారి వద్ద గల నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీ ద్వారా సాయిల అనంతయ్య మామిడి తోటకు చేరుకున్నారు. వనదేవతకు పూజలు నిర్వహించారు. అనంతరం కోలాటం,సినిమా పాటలకు పిల్లలు, మహిళలు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో సామూహిక సహక్తి భోజనాలు చేసారు. ఈ కార్యక్రమంలొ కోనేరు వెంకటేశ్వరరావు(చిన్ని)కోనేరు నాగేశ్వరరావు, నున్న రంగారావు,పోలు దాసు కృష్ణమూర్తి,గుండె పిన్ని వెంకటేశ్వర్లు, యల్లంకి చిన్న నాగేశ్వరరావు,చిలుకూరి రమేష్,సాయిల రమేష్,మాచినేని సత్యనారాయణ, సిరిపురపు వెంకటేశ్వర్లు,సాయిల నాగేశ్వరరావు,మద్దిన్ని చౌదరి,మహిళలు కోనేరు విజయ, నున్న మణిమాల,గుండెపిన్ని విజయ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతొ మోదుగు లక్ష్మి మృతి

**నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**





**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన మోదుగు లక్ష్మి అనారోగ్యంతో అకాల మరణం చెందారు. మోదుగు లక్ష్మి బిఎస్ఎన్ఎల్ ప్రభుత్వ సంస్థలొ ఉద్యోగిగా సేవలందించారు. మండల పరిసర ప్రాంత ప్రజలకు సుపరిచితులు. లక్ష్మీ మరణించిన సమాచారం తెలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. ఈ కార్యక్రమంలొ జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు,మాలోత్ రాందాస్ నాయక్, పోతురాజు నాగరాజు,మోదుగు రామకృష్ణ,మణికుమార్,మంద సురేష్, మాస్, నరసింహారావు, గోలి సిల్వరాజు,మంద దేవేందర్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే





**సంక్షేమ బోర్డుకు రవాణారంగ కార్మికులు ఉద్యమించాలి**

**కార్మికవర్గానికి ఏఐటీయూసీనే అండ**

**సమిష్టి ఉద్యమాలతో హక్కులు సాధించుకోవాలి**

**ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా**

**ఉత్సహంగా ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా తృతీయ మహాసభ**

**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)-** ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో ఉపాధి కోల్పోయి నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అందుకు తగిన చర్యలు చేపట్టడం ద్వారా కార్మికులకు భరోసా కల్పించాలని ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో ఆదివారం జరిగిన ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) తృతీయ మహాసభకు అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. మహాలక్ష్మి పథకాన్ని స్వాగతిస్తున్నామని, ఐతే ఈ పథకంతో ఆటో, క్యాబ్ ఇతర ప్రజా రవాణాపై ఆధారపడి స్వయం ఉపాధి పొందుతున్న కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని, కుటుంబాలను పోషించుకోలేకు, ఫైనాన్స్ వాయిదాలు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. ఆటో కార్మికుల భృతి, జీవిత భీమా, పెన్షన్, చెలనాల నుంచి మినహాయింపు,మోటార్ వాహన చట్టం రద్దు, పన్నులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి సౌకర్యాలతో కార్మికులను ఆదుకోవాలని కోరారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం రవాణారంగంలో పనిచేస్తున్న కార్మికులు కేంద్రంపై పోరాడి సాదించుకువలని పిలుపునిచ్చారు. అనాదిగా రవాణారంగా కార్మికులకు ఏఐటీయూసీనే అండగా ఉందని, ఐదు దశాబ్దాలకుపైగా కార్మికులకు ఏఐటీయూసీ యెనలేని సేవలందించింది, ఐటీయూసీతోనే సమస్యలు పరిస్కారం అవుతాయన్నారు. మహాసభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్, సిపిఐ నాయకులు సలిగంటి శ్రీనివాస్, వి మల్లికార్జున్, నేరెళ్ల రమేష్, ఆటో యూనియన్ నాయకులు మద్రి కృష్ణ, అనిల్, హమీద్, బడుగు భాస్కర్, అబ్బులు, సత్యనారాయణ, కృష్ణ, పాషా తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కరాటే అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా నవీన్ రాథోడ్



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా నవీన్ రాథోడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన కార్యవర్గాన్ని ఆదివారం కొత్తగూడెం పట్టణ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎన్నుకున్నారు.జూలూరుపాడు మండల పరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన నవీన్ రాథోడ్ ను జిల్లా స్పోర్ట్స్ కరాటి అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా నవీన్ రాథోడ్ మాట్లాడుతూ తనకు ఇష్టమైన కరాటే కు భద్రాద్రి జిల్లా జాయింట్ సెక్రెటరీ ఎన్నుకోవడం సంతోషకరమని,ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన రాష్ట్ర స్పోర్ట్స్ కరాటి అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేసారు.నవీన్ ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తు శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థులు అభిరుచి గల రంగాలను ఎంచుకోవాలి






**జిల్లా జడ్జి...వసంత పాటిల్... కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్) :** విద్యార్థినీ విద్యార్థులు ఒక లక్ష్యంతో జీవితంలో స్థిరపడేందుకు కృషి చేయాలని, మొదటినుంచి అభిరుచి గల రంగాలను ఎంచుకొని ఆ దిశగా ముందుకు సాగాలని జిల్లా జడ్జి వసంత పాటిల్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఆదివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ వసతి గృహ విద్యార్థిని,విద్యార్థులకు నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడోత్సవాల ముగింపు వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని ప్రత్యేక ప్రణాళికలతో చదువులో రాణించాలని చెప్పారు. అదే విధంగా ఈ రోజుల్లో క్రీడలు కూడా ఎంతో ముఖ్యమైనవి అని క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసమే కాకుండా సమాజంలో ప్రత్యేక గుర్తింపు కోసం దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు అందరూ రోజు తప్పకుండా వార్తాపత్రికలను చదివి మరింత విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. ప్రజాసేవ చేయాలంటే ఐఏఎస్ మంచి మార్గమని ఆ దిశగా విద్యార్థులు అందరూ కష్టపడి చదవాలన్నారు.ఉన్నత ఆశయంతో చదివి తమ లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. ఆటల విషయంలో ఒక రోజుతో ఆగకుండా ప్రతిరోజు సాధన చేసి శారీరిక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. ఎగురుతున్న బెలూన్ గమనిస్తూ విద్యార్థులు అందరూ దానిలాగా తమ లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని అన్నారు. వసతి గృహాలలో విద్యార్థులందరికీ వారికి కావలసిన ఆట వస్తువులను సమకూరుస్తానని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. విద్యార్థులు షూటింగ్.ఆర్చరీలలో ఆసక్తి ఉంటే ఆ దిశగా ప్రోత్సహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, వివిధ వసతి గృహాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య హఠాత్ మరణం

**ఇల్లందు, బూర్గంపాడు నియోజకవర్గాలలో మూడుసార్లు ఎమ్మెల్యేగా సేవలందించిన ఊకే**

**రెండుసార్లు సిపిఐ నుండి, ఒకసారి టిడిపి నుండి పోటీ చేసిన గెలిచిన అబ్బయ్య**



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) :** ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఊకే అబ్బయ్య (70)శనివారం రాత్రి హైదరాబాదులోని ఒక ఆసుపత్రిలో హఠాత్ మరణం చెందారు. ఈ వార్త దావనంలో వ్యాపించడంతో ఇల్లందు, పినపాక నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి గా హతాశుల్యయ్యారు. మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బాయ్య గత కొన్ని రోజులుగా అస్వస్థగా ఉండటంతో హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో కుటుంబ సభ్యులు చేర్పించారు. చికిత్స జరుగుతుండగానే ఆయన మృతిచెంది నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇల్లందు మండలం హనుమంతులపాడు గ్రామానికి చెందిన అబ్బయ్య తనయుక్త వయసులో సింగరేణి కాంగ్రెస్ కంపెనీలో చేరి ఇల్లందు ఏరియాలో తన విధులను నిర్వర్తించారు. మొదటినుండి సిపిఐ పార్టీ అభిమాని గా ఉన్న అబ్బయ్యను ఆ పార్టీ తొలుత 1983లో బూర్గంపాడు నియోజకవర్గం నుండి అభ్యర్థిగా నిలబెట్టి విజయం సాధించింది. అనంతరం అదే పార్టీ నుండి 1994లో ఇల్లందు నియోజకవర్గంలో పోటీ చేసి గెలిచారు. మారుతున్న రాజకీయ పరిణామాలకు అనుగుణంగా టిడిపి లో చేరి ఇల్లందు నియోజకవర్గం నుండి 1994 లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం 1999 ఎన్నికల్లో ఆయనను టిడిపి పార్టీ టికెట్ ఇచ్చి ఇల్లందు నియోజకవర్గ నుంచి పోటీ చేయించగా చివరి దశలో బీఫామ్ కోసం హైదరాబాద్ వెళ్లి ఒక లాడ్జిలో బీఫాన్ మర్చిపోయి ఇల్లందు చేరారు. అప్పటికే నామినేషన్ ప్రక్రియ ఆలస్యం కావడంతో బి ఫామ్ ను అధికారులకు అందజేయలేకపోయారు. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ అబ్బయ్యను ఇండిపెండెంట్ గా గుర్తించి ఎడ్ల బండి గుర్తు ను కేటాయించగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీకి చెందిన గుమ్మడి నరసయ్య అబ్బాయ్య ను ఓడించారు. అలాంటి నుండి అబ్బయ్య రాజకీయాల్లోనే కొనసాగుతూ టిఆర్ఎస్ పార్టీ టికెట్ పై 2014లో పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం 2018 లో జరిగిన ఎన్నికల్లో మళ్ళీ ఇండిపెండెంట్గా పోటీ చేసి పరాజితుడయ్యాడు. అనంతరం 2024 లో జరిగిన ఎన్నికల్లో బిజెపి పార్టీ టికెట్ను ఆశించి భంగపడ్డారు. గత సార్వత్రిక ఎన్నికల లో టికెట్ లభించకపోవడంతో మళ్లీ టిఆర్ఎస్ పార్టీలో చేరారు.

**అబ్బయ్య హఠాత్ మరణం పట్లవివిధ పార్టీ నాయకుల సంతాపం**

అబ్బయ్య హఠాత్ మరణ వార్త విన్న స్థానిక వివిధ పార్టీ ల నాయకులు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, సిపిఐ నాయకులు ఏపూరి బ్రహ్మం, కే సారయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బానోతు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి గళ్ళ మాధవరావు, ఐఎన్టియుసి కేంద్ర కమిటీ కార్యదర్శి మహమ్మద్ కాజా మొయినుద్దీన్, పులి సైదులు, దొడ్డదానియల్, షేక్ జానీ, హరిహర క్షేత్రం చైర్మన్ గందే సదానందం, టిఆర్ఎస్ పార్టీ నాయకులు దిండిగల రాజేందర్, జెకె శ్రీనివాసరావు, కరాటే రమేష్, మారేపల్లి కుమారస్వామి, మడుగు సాంబమూర్తి, మాజీ ఎంపిటిసి రాము, కౌన్సిలర్లు చీమల సుజాత, వారా రవి, కటకం పద్మావతి, మహమ్మద్ ఆజామ్, మున్సిపల్ వైస్ చైర్మన్ జానీ పాషా, మాజీ కౌన్సిలర్ సుదర్శన్ కోరి తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలనీ సిఎంను కోరిన ఎమ్మెల్యే

**సిఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందించిన కూనంనేని**



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)** -జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలతోపాటు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఫోర్త్ ఎస్టేటుగా, ప్రభుత్వానికి, ప్రజలకు వారిదిగా పనిచేస్తూ చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్న జర్నలిస్టులకు నిలువనీడలేని పరిస్థితులు నెలకొన్నాయని, వీరుకు గూడు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సాధ్యమైనంత త్వరలో ఇండ్ల స్థలాలు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరానని, తన విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలో చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని తెలిపారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగుదాం...

## -ఘనంగా రజక వన సమారాధన



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

రజక సోదరుల కార్తీక మాస వనసమారాధన పెనుబల్లి మండలంలోని మండాలపాడు, కొత్త కారాయి గూడెం ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండాలపాడు గ్రామంలోని మామిడి తోటలో యడ్లపల్లి సుబ్బారావు, బోగి మోహనరావు, మధు ఆధ్వర్యంలో రజక వన సమారాధనకు మండలంలోని రజక సోదరులు, మహిళలు, యువతి యువకులు, చిన్నారులు పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. వన సమారాధనలో హనుమాన్ చాలీసా పఠించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చాకలి ఐలమ్మ ఆశయాలు, పోరాటాల స్ఫూర్తితో రజక సోదరులు ఐక్యతతో తమ సమస్యలను పరిష్కరించుకొని తమ హక్కులను కాపాడుకుంటూ ముందుకు సాగాలని పలువురు రజక సంఘం నాయకులు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వన సమారాధన నిర్వాహకులను, రజక కుల పెద్దలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూకారపు శ్రీనివాసరావు, పంతంగి వెంకటేశ్వరరావు, తెలగారపు అప్పారావు, రేగుముడి అప్పయ్య, గోగి మల్లేశ్వరావు, బీసీ నాయకులు మల్లెల శ్రీనివాస్ రావు, ఒరుగంటి శ్రీను, భోగి సత్యం, మంచినీళ్ల వెంకటేశ్వర్లు, ఒరుగంటి తిరుపతిరావు, యడ్లపల్లి శ్రీను,ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు, ఒరుగంటి శివ, ఎడ్లపల్లి వంశీ, ఒరుగంటి అజయ్, ఒరుగంటి గోపి తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాల స్థావరంపై విఎం బంజర్ పోలీసులు దాడి



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

కోడి పందాల స్థావరంపై విఎం బంజర్ పోలీసులు దాడిచేసి కోడి పందాలు నిర్వహిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. పెనుబల్లి మండలం ఉప్పల చిలక గ్రామ శివారులో దేవతల గుట్ట వద్ద కోడి పందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో ఎస్ఐ కె. వెంకటేష్ తన సిబ్బందితో కోడిపందాల స్థావరం పై దాడి చేసి ఏడుగురు పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ. 5,600, రెండు మోటారు సైకిల్ లు, రెండు కోడి పుంజులను రెండు కోడి కత్తులు స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఐకమత్యానికి చిహ్నం వనభోజనాలు

## -మధిర రెడ్డి సంఘ వన సమారాధన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మధిర సూర్య మేజర్ న్యూస్



పెద్దలు సాంప్రదాయంగా పెట్టిన వనభోజనాలు ఐకమత్యానికి చిహ్నంగా నిలుస్తాయని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్థానిక మామిడి తోటలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వన సమారాధన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక కె.వి.ఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ కోటా రాంబాబు నివాసంలో ఏర్పాటుచేసిన తేనీటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవి శెట్టి రంగారావు ఎర్రగుంట రమేష్ యన్నం కోటేశ్వరరావు, ఐలూరు వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రార్థన మందిరాల నిర్మాణానికి మంత్రి పొంగులేటి వితరణ











ఖమ్మం (సూర్య బ్యూరో):

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలోని పలు ప్రార్థన మందిరాల నిర్మాణానికి ఆదివారం విరాళాలు అందజేశారు. భైరవునిపల్లి గ్రామంలో కాటమయ్య దేవాలయానికి రూ. రెండు లక్షలు, బంగారు మైసమ్మ దేవాలయానికి రూ.50వేలు, గువ్వల గూడెం గ్రామంలోని గంగమ్మ తల్లి దేవాలయానికి రూ. 50వేలు, మసీదు నిర్మాణానికి రూ. 50వేలను అందించారు. అదేవిధ ంగా నేలకొండపల్లి గ్రామంలోని కాటమయ్య ఆలయానికి రూ. లక్ష, మంగాపురం తండా సేవాలాల్ గుడికి రూ. లక్షను అందజేశారు. ఈ మొత్తాన్ని మంత్రి పొంగులేటి తన క్యాంపు కార్యాలయంలో ఆయా ప్రార్థన మందిరాల కమిటీ బాధ్యులకు, నాయకులకు ఇచ్చారు.

# మీ సహకారంతోనే ఉన్నతస్థాయికి...!

## - కుమ్మరుల వనమహోత్సవంలో మంత్రి పొంగులేటి





ఖమ్మం (సూర్య బ్యూరో):

ప్రజలందరి సహకరంతోనే తాను ఉన్నతస్థాయికి ఎదుగుతున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని బల్లేపల్లి మూడవ డివిజన్లోని మలీదు జగన్ వారి మామిడితోటలో శ్రీ మొల్లమాంబ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనమహోత్సాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ప్రజల ఆశీస్సులు, దీవెనలతోనే ఇంది రమ్మ ప్రభుత్వం వచ్చిందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అన్ని వర్గాల లాగానే కుమ్మర కులస్తులు కూడా ఏకతాటిపై నిలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కుమ్మరుల న్యాయపరమైన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ రఘురాం రెడ్డి కూడా మంత్రి వెంట ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మొగిలిచర్ల సైదులు, దరిపల్లి చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు సిలువేరు జనార్ధన్, నాయకులు కోరంపల్లి శ్రీనివాస రావు, చలిగంటి బిక్షమయ్య, దరిపల్లి వీరబాబు, చలిగంటి శ్రీనివాసరావు, మల్లాల రాధాకృష్ణ, ఖమ్మంపాటి రమేష్, దునుకు వేలాద్రి, తిగుళ్ళ వెంకటరమణ, రాజు, సరవయ్య, మహేష్, చందు, హరీష్, శంకర్, వెంకటేశ్వర్లు, వీరబాబు, శ్రీకాంత్, శ్రీనివాసరావు, వెంకటరమణ, వెంకట నారాయణ, వెంకటేశ్వరరావు, బుచ్చి రాములు, చంటి, వెంకటేశ్వర్లు, వీరా శేఖర్, స్వామి పాల్గొన్నారు.

# ఎస్టీ రిజర్వేషన్ ఘనత కాంగ్రెస్ దే..

## - తన తండ్రి సురేందర్ రెడ్డి, సీనియర్ నేత నూకల రామచంద్రారెడ్డి ద్వారానే సాధ్యమైంది

## - బంజారాల వన సమారాధనలో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి





రఘునాథ పాలెం:సూర్య మేజర్ న్యూస్....

రాష్ట్రంలో ఈరోజు అమలవుతున్న ఎస్టీ రిజర్వేషన్ ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. రఘునాథపాలెం పరిధి నాగులమ్మ దేవాలయం ఎదురు మామిడి తోటలో ఆదివారం నిర్వహించిన బంజారాల వన సమారాధనకు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. 1970 దశకం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడు లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించడం కోసం.. అప్పుడు ఎంపీగా ఉన్న తన తండ్రి రామ సహాయం సురేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రిగా ఉన్న నూకల రామచంద్రారెడ్డి విశేష కృషి చేశారని తెలిపారు. అప్పుడు చేసిన కృషి ఫలితం ఇప్పుడు మనం చూస్తున్నామని.. ఆనందం వ్యక్తం చేశారు. లంబాడీలు తొలినుంచీ కాంగ్రెస్ పక్షమేనని గుర్తు చేశారు. ఇటు ఖమ్మం జిల్లాతో పాటు.. అటు మహబూబాబాద్, డోర్నకల్ ప్రాంతాల్లోని గిరిజనులతో తమకు విడదీయలేని అనుబంధం ఉందని అన్నారు. అనంతరం బంజారా సంఘం నాయకులు.. ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో..

# యువతరాన్ని భాగస్వామ్యం చేసి సంస్కృతి, మన ఇతిహాసాలపై దృష్టి సారించాలి...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-నెల నెలా - వెన్నెల అభ్యుదయ సాంస్కృతిక కదంబ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**


నెల- నెలా వెన్నెల లాంటి కార్యక్రమాల్లో యువతరాన్ని భాగస్వామ్యం చేసి సంస్కృతి, మన ఇతిహాసాలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఆదివారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం లో నిర్వహించిన నెల నెలా - వెన్నెల అభ్యుదయ సాంస్కృతిక కదంబ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్బ ంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మొబైల్, టీవీలు వచ్చిన తర్వాత మన సంస్కృతి, మన ఇతిహాసాల పై దృష్టి తగ్గిపోతుందని గమనిస్తున్నామని, ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత మందిని భాగస్వామ్యం చేస్తూ నిర్వహించాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఇతిహాసం తెలిసిన జనాభా అధికంగా ఉందని, దేశ ఇతి హాసాన్ని సంరక్షించే బాధ్యత కూడా మన పైన ఉంటుందని అన్నారు. నెల-నెలా వెన్నెల వంటి కార్యక్రమాలకు మనతో పాటు మన ఇంటిలోని యువతరాన్ని కూడా తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు.వరదల సమయంలో ఖమ్మం జిల్లాలో ప్రతి ఒక్కరూ ఇతరులకు సహాయం చేయాలనే దృక్పథంతో, మన ప్రజలను మనమే ఆదుకోవాలని పని చేశారని అన్నారు. ప్రజల నుంచి కొంత మేర కోపం ఎదురైనప్పటికీ ఓపికతో పని చేసి ప్రజలను ఆదుకునేందుకు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. నా ఖమ్మం కోసం నేను అనే కార్యక్రమాన్ని రూపొందించి ప్రతి వినాయక మండపం వద్ద వరద సహాయంపై ప్రచారం చేస్తే 2 రోజులలో ప్రజల నుంచి 25 లక్షలు వచ్చాయని తెలిపారు. ఖమ్మం లాంటి మంచి జిల్లాలో కలెక్టర్ గా పని చేయడానికి అవకాశం దొరికినందుకు తన అదృష్టంగా భావిస్తు న్నానని అన్నారు. అనంతరం కీర్తిశేషులు నాగబత్తిని మాలతి తృతీయ వర్ధంతి సందర్భంగా పేద మహిళలకు చీరలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. నాగబత్తిని మాలతి జీవిత సాఫల్య పురస్కారాన్ని డా. వనం కృష్ణవేణికి జిల్లా కలెక్టర్ అంద జేశారు. ఈ కార్యక్రమంలో నాగబత్తిని రవి, నాగబత్తిని రాజాచైతన్య, మోటమర్రి జగన్మోహన్ రావు, అన్నా బత్తుల సుబ్రహ్మణ్య కుమార్, వేల్పుల విజేత, డా. వనం సమ్మయ్య, కోన జనార్ధన్ రావు, మోత్కూరి గోపాలరావు, నాగబత్తిని భాస్కరరావు, కట్టా కృష్ణార్జునరావు, ఈశ్వరం ప్రగడ రంగనాథ్, కళాభిమానులు, కళాకారులు, పాల్గొన్నారు.

# సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు ఎన్నిక

**-పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు వెతుక్కుంటూ వస్తాయి- ఎమ్మెల్యే మట్ట.**

**-శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మట్ట దంపతులు.**





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె చెన్నకేశవరావు ను శనివారం ఎన్నుకోవడం జరిగింది. దీనికిగాను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చిన పత్రాన్ని గాదె చెన్నారావు కు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భ ంగా గాదె చెన్నకేశవరావు మాట్లాడుతూ సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా నియమించినందుకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి, రాష్ట్ర నాయకులు మట్ట దయానంద్ విజయకుమార్ కి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన వారికి పదవులు వెతుక్కుంటూ వస్తాయని, పార్టీ కోసం నిరంతరం చెన్నకేశవరావు కష్టపడ్డారని వారు పార్టీ కోసం చేసిన సేవలను కొనియాడారు. గత ముప్పై సంవత్సరాల నుండి పార్టీ నుంచి నియోజకవర్గంలో బలోపేతానికి కృషిచేశారు ఇలాంటి మరెన్నో ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు.

# కమ్మ జన సేవా సమితి సమాజ అభివృద్ధికి పాటుపడాలని సేవా రంగాలలో ముందుండాలి

**-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**వైరాసూర్యమేజర్ న్యూస్:ు-**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో కొల్లి వారి మామిడితోటలో కమ్మ జనసేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన పూజలు ఘనంగా నిర్వహించారు వన సమారాధన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండ బాల కోటేశ్వరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ కమ్మ జన సేవా సమితి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు మన జాతి ఎంతో గొప్పదని మన జిల్లా ఎంతో ఆదర్శవంతమైన జిల్లా వ్యవసాయ రంగంలో ముందున్న జిల్లా అని అన్నారు కమ్మ జన సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక మాస సందర్భంగా కుటుంబ సమేతంగా పూజలు వనభోజనాలు చేసుకోవడం మంచి శుభప్రదం అని అన్నారు కమ్మజన సేవకులు సేవ రంగాలలో ముందుండాలని పూర్వం నుంచి మన జాతి వ్యవసాయ రంగానికి కట్టుబడి ఉందని అన్నారు రాజకీయ రంగాలలో సేవా రంగాలలో ముందు ఉండాలని కోరా రు మన పిల్లలు ఏ దేశంలో ఉన్న మన కట్టుబాట్లను మన కుటుంబాలను ఆదర్శంగా ఉంచే విధంగా చూడాలని తల్లిదండ్రులు సుఖసంతోషాలతో ఉండే విధంగా చూడాలి కోరారు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని నింపారని అన్నారు రాజకీయ రంగాలలో సినీ రంగాలలో ముందుండే విధంగా కృషి చేశారని అన్నారు పూర్వీకుల నుంచి మన జాతికి ఎంతో గౌరవం ఉందని విద్య వైద్య రంగాలలో సైతం ముందుందని అన్నారు మన జాతి ఐక్యతను కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో చింత నిప్పు వెంకటయ్య,సూర్యదేవర శ్రీధర్, కట్ట కృష్ణార్జున్,పొదిలి హరినాథ్, చింతనిపు రాంబాబు, హనుమంతరావు, శ్రీరామనేని భాస్కర్ ,కొల్లి రమేష్ జాలాది రామకృష్ణ, చెరుకూరి చలపతి, కమ్మ జనసేన సమితి సంఘం నాయకులు కుటుంబీకులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య వన సమారాధన కార్యక్రమంలో ఆటల పోటిల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా దంపతులు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక వాణి గురుకులం ప్రాంగణంలో ఆదివారం సత్తుపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆర్య వైశ్య కార్తీక వన సమారాధాన కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని ఆర్యవైశ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఆటల పోటిల్లో అందరిని ఉత్సాహపరుస్తూ ఆటల్లో పాల్గొని ఆర్యవైశ్య కుటుంబ సభ్యులను ఉద్దేశించి వారి వారి కుటుంబాలతో వారికి ఉన్న స్నేహత్వాన్ని మధుర జ్ఞాపకాలని పలు విషయాలను డాక్టర్ మట్టా దంపతులు పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం సత్తుపల్లి మండలం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు శ్రీధర్ ,ఆర్యవైశ్య సంఘం నాయకులు, , మహిళా విభాగం మరియు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి నియోజకవర్గానికి గోదావరి జలాలను తీసుకురావడమే నా ఏకైక రాజకీయ లక్ష్యం- మంత్రి తుమ్మల

**- కమ్మ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి తుమ్మల.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ఆదివారం స్థానిక జేవియర్ అర్బన్ పార్క్ లో కమ్మ వారి ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ తనకు రాజకీయ జన్మనిచ్చిన సత్తుపల్లి అంటే తనకు ఎంతో ప్రేమ అని, జిల్లాలో తాను ఏ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన సత్తుపల్లి వస్తేనే తనకు తృప్తిగా ఉంటుందని మంత్రి తుమ్మల తెలిపారు.దేవుడి దయతో సత్తుపల్లి ప్రజల ప్రేమ అభిమానాలతో తనకు వచ్చిన ఏ పదవితో అయినా సత్తుపల్లి అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశానని ,ఏ నియోజకవర్గంలో కూడా మూడు ఎగ్జిట్ లేవని మీ అందరి కోరిక ప్రకారం వేంసూరు,పెనుబల్లి, కల్లూరు ప్రాంతాలలో మూడు ఎగ్జిట్ లు ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేసి మూడు ఎగ్జిట్ లో సాధించామని తెలిపారు.తాను సత్తుపల్లి నియోజకవర్గానికి గోదావరి జలాలను తీసుకురావడమే తన ఏకైక రాజకీయ లక్ష్యమని తుమ్మల తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మిరాకిల్ మైండ్స్ స్కూల్ విద్యార్థుల విహారయాత్ర

**- స్కూల్ యాజమాన్యం పర్యవేక్షణలో విహారయాత్ర...**

**-పాములేరులో ఖుషి ఖుషి గా విద్యార్థుల సందడి...**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక సిద్ధారం రోడ్డు సమీపంలో మిరాకిల్ మైండ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులకు శనివారం విహార యాత్ర ఏర్పాటు చేశారు.దీనిలో భాగంగా సత్తుపల్లికి సుమారు 60 కిలోమీటర్ల దూరంలో బూర్గంపహాడ్ సమీపంలో పాములేరు జలాశయాల్లో మిరాకిల్ మైండ్స్ విద్యార్థులు కోలాహలంగా చిందులు వేశారు. విహారయాత్రకు పాములేరులో ప్రత్యేక ఆకర్షణ కలిగి అడుగు లోతులో పారుతున్న విశాలమైన ఏరు, బీటలుబారిన ఇసుక దిమ్మలు, చుట్టుపక్కల పచ్చని చెట్లు ఆహ్లాదకర వాతావరణంలో పిల్లలు సేద తీరారు, స్కూల్ యాజమాన్యం పర్యవేక్షణలో రక్షణతో కూడిన ఆటపాటలతో పిల్లలు ఖుషి చేశారు. అనంతరం వివిధ రకాల రుచులతో విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ డెన్నీ ఇశ్రాయేల్ మాట్లాడుతూ ఆధునిక కాలంలో పిల్లలు పుస్తకాలతోనే కుస్తీ పడుతున్నారని ఇలాంటి విహారయాత్రలు ఏర్పాటు చేయడంవలన పిల్లల్లో మనోధైర్యం మానసిక ఉల్లాసం పెంపొందించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్,ప్రిన్సిపాల్ ఎమ్. రత్నాకర్,టీచర్స్ వాణి, ఆశ, పద్మ, మౌనిక, మురళి పాల్గొన్నారు.

# సర్వే డేటా ఎంట్రీ కీలకం.....

**-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**

**-డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి**

**-సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకున్నదని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జార?ండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సర్వే డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తాయి కాబట్టి వారికి ఫోన్ చేసి అందుబాటులో ఉండమని కోరి, సర్వే గురించి తెలియ జేయడం ద్వారా ఆ వివరాలను నమోదు చేసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని తెలిపారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, పాఠశాలలో ఆహారం, పరిశుభ్రతపై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టి సారించినట్లు, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని




డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాల కు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 5 లక్షల 68 వేల 493 ఇండ్లను సర్వే కోసం గుర్తించామని, నవంబర్ 23 నాటికి మొత్తం 4 లక్షల 78 వేల 868 ఇండ్ల సర్వే పూర్తయిందని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఖమ్మంలో 59.50 శాతం, పాలేరు లో 93.64 శాతం, మధిరలో 94.41 శాతం, వైరా లో 96.98 శాతం, సత్తుపల్లి లో 98.09 శాతం, జిల్లా వ్యాప్తంగా 84.23 శాతం సర్వేపూర్తయిందని కలెక్టర్ తెలిపారు. డేటా ఎంట్రీ చేసేందుకు అవసరమైన ఆపరేటర్లను గుర్తించామని, పక్కాగా డేటా ఎంట్రీ నమోదు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటిస్తున్నామని అన్నారు.

# ఉగాది నాటికి వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి.....

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**-వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేయాలి**

**-నగర పాలక సంస్థ ఆదాయం పెంచేందుకు ప్రయత్నించాలి**

**-వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఉగాది నాటికి వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ 15 డివిజన్ లో పర్యటించి టి.యు. ఎఫ్.ఐ .డి.సి. నిధులు 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వెలుగుమట్ల అర్బన్ పార్కు రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వెలుగుమట్ల అర్బన్ పార్కుకు డబుల్ లైన్ రోడ్డు నిర్మాణం నాణ్యతతో ఉగాది నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, ఏజెన్సీలకు సూచించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో వెలుగుమట్ల అర్బన్ పార్కు కు వచ్చి కొంత సమయం ప్రశాంతంగా గడిపే విధంగా దీనిని అభివృద్ధి చేయాలని, వెలుగుమట్ల అర్బన్ పార్క్ స్థలం ఎక్కడి వరకు ఉందో సర్వే చేసి ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని మంత్రి రెవెన్యూ అధికారులకు




సూచించారు. ఖమ్మం నగర సమీప స్థలంలో మనకు అద్భుతమైన వెలుగుమట్ల అర్బన్ పార్క్ ఉండటం మన అదృష్టమని, ఖాళీ స్థలంలో అర్బన్ పార్క్ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, ప్రతిపాదనలు తయారుచేసి అందించాలని మంత్రి ఆదేశిం చారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించి వారి నుంచి ఫీజులు వసూలు చేయాలని, మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చాలని మంత్రి తెలిపారు. నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా అమలు చేయాలని అన్నారు. హోర్డింగులు ద్వారా మరింత ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు

**-మధిర, టౌన్ ఎస్ఐ ఎన్ సంధ్య:**

**మధిర -సూర్య మేజర్ న్యూస్**
మధిర మండల పరిధిలోని వైరా నది నుంచి గాని, ఇతర ప్రాంతాల నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టౌన్ ఎస్ఐ ఎన్ సంధ్య హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణా చేస్తే వారిని తహసీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేసి లక్ష రూపాయలు జరిమానా విధించడంతో పాటు వాహనాలు సీజ్ చేస్తానన్నారు.



# నేడే ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం.....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
నేడు మధిర పట్టణములో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్



ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నేడు మధిర పట్టణం మునిసిపల్ రోడ్ లోని వర్తక సంఘ భవనంలో జయ జయహే ప్రజా పాలన కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సంగీత, నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రొ. ఆలేఖ్య పుంజాలా చే సాంస్కృతిక కార్యక్రమాలు సాయంత్రం 6 గంటల నుండి నిర్వహించనున్నట్లు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వైరా ఎమ్మెల్యేను పరామర్శించిన మండల నాయకులు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి నవంబర్ 24) సింగరేణి మండలం నుండి అభిమానులు పార్టీ కార్యకర్తలు వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ను ఆయన కుటుంబ సభ్యులను సింగరేణి కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల వివిధ పార్టీల నాయకులు ఆదివారం పరామర్శించారు. ఇటీవల ఎమ్మెల్యే సోదరుడు మాన్యా నాయక్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యుల ను ఎమ్మెల్యే రాందాస్ నాయకును సింగరేణి మండల నాయకులు ఓదార్చి ధైర్యంగా ఉండాలని, మాన్య నాయక్ ఆత్మ శాంతించాలని ఆ భగవంతుని కోరుకుంటున్నామని ఐలయ్య పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య శివ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికునికి గాయాలు.......

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**
మండలం పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఎడవల్లి మంగయ్య వయస్సు 55 ప్రమాదవశాత్తు తన ఇంటికి ఆవరణలో గల తాటి చెట్టు పైనుంచి పడ్డాడు. కుటుంబ పోషణ కోసం సుమారు గత 35 సంవత్సరాలుగా గీత కార్మిక వృత్తి చేసుకుంటూ జీవిస్తున్నారు. ఇతనికి భార్య ఒక కుమారుడు ఒక కూతురు ఉన్నారు. గాయాల పాలైన మంగయ్యను 108 వాహనం ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.



# జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల పక్రియను వేగవంతం చేస్తాం

**-మంత్రులు పొంగులేటి,తుమ్మల హామి**

**-స్థంభాద్రి జర్నలిస్ట్ సొసైటికి మంత్రుల అభినందనలు**

**ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలను అందించే పక్రియను వేగవంతం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావులు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు జర్నలిస్ట్ యూనియన్లు టియుడబ్ల్యుజె (ఐజెయు),టియుడబ్ల్యుజె (టి జె ఎఫ్),టిడబ్ల్యుజెఎఫ్ (ఫేడరేషన్) ఆధ్వర్యంలో స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటి నూతన పాలకవర్గ సభ్యులు ఆదివారం ఇద్దరు మంత్రులను కలిసింది.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ... అర్హులైనజర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలను వీలైనంత తొందరగా ఇళ్ళ స్థలాలను అందించాలనే కృతనిశ్చయంతో ఉందన్నారు. ఖమ్మం లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలను అందించాలనే సానుకూల దృక్పథంతోనే ఈ ప్రజా ప్రభుత్వం ఉందన్నారు. ఖమ్మంలో సొసైటి ద్వారా అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు దక్కే విధంగా మూడు యూనియన్లు సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రులు సూచించారు.( పభుత్వం తరుపున ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకోస్తే వెంటనే పరిష్కరిస్తామని ఇద్దరు మంత్రులు హామి ఇచ్చారు.జర్నలిస్టుల బృంధం కలిసిన వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల వెనువెంటనే ఖమ్మం జిల్లాకలెక్టర్ కు ఫోన్ చేసి జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల పక్రియను వేగవంతం చేయాలని అదేశించారు.మరో మంత్రి పొంగులేటి కూడా సానుకూలంగా స్పందించారు. సొసైటికి అద నంగా కేటాయించాల్సిన 8 ఎకరాల స్థలం సమస్యను కూడా వీలైనంత తొందరగా పరిష్కరిస్తానని హామి



ఇచ్చారు.మరోసారి యూనియన్ ,సొసైటి ముఖ్యులతో భేటి అవుతానని హామిఇచ్చారు ఈ సందర్భంగా ఇద్దరు మంత్రులు జర్నలిస్ట్ సొసైటి కొత్త పాలకవర్గాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కె రాంనారాయణ,జిల్లా శాఖ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,టియుడబ్ల్యుజె (టిజెఎఫ్)జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, టిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కమిటి సభ్యుడు రాము తోపాటు స్థంభాద్రి హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు,కోశాధికారి వెన్నబోయిన సాంబశివ రావు, ఉపాధ్యక్షులు మైసపాపారావు, డైరెక్టర్లు పివి సత్యనారాయణ,బత్తిని వాసు,అలస్యం అప్పారావు ,కో అప్షన్ మెంబర్ ప్రశాంత్ రెడ్డి,సీనియర్ పాత్రికేయులు నల్లజాల వెంకట్రావు (ఆంధ్ర జ్యోతి), లింగయ్య(ఈనాడు), పొన్నం శ్రీధర్(ది హిందూ),మామిడాల భూపాల్ రావు(ఎన్ టివి) ,మహేందర్ (సాక్షిటివి) ,టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు, నాయకులు మోహిద్దిన్, జనార్దనాచారి,నామ పురుషోత్తం( మ నం), పసుపులేటి.సత్యనారాయణ(సూర్య),ఏలూరి వేణు,చెరుకుపల్లి శ్రీనివాస్, కళ్యాణ్,మేడిరమేష్,గోపాల్ రావు,అర్బన్ ప్రసాద్,శ్రీనివాస్, టియుడబ్ల్యుజె(టిజిఎఫ్)జిల్లా కార్యదర్శి చిర్రారవి, నాయకులు వెంకటంˇమణ, కోటేశ్వర్ రావు,జగదీశ్ ,రజీనికాంత్,గుద్దేటి రమేశ్ బాబు ,రాఘవ,చక్రి ,జానిపాష,నాగరాజు,టౌన్ రిపోర్టులు రాంబాబు ,సాయి, గోపి,ఉమేశ్










,రవి, మహిళ జర్నలిస్టులు మధులత,ఈశ్వరీ , ఫ్రింట్ ఆండ్ ఎలక్రానిక్ మీడియా ప్రతినిధులు ,వీడియో,ఫోటో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులపై ఐఎంసీ దాడులను ఆపాలని ఎంపీకి వినతి

**-ఆర్ఎంపీలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఎంపీ రఘురాం రెడ్డికి విన్నపం**

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**



ఇటీవల ఐఎం సి కి చెందిన టీం సభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రాథమిక వైద్యం చేస్తున్న కొందరు ఆర్ఎంపీ డాక్టర్లపై పెట్టిన కేసుల ను ఎత్తివేసే విధంగా ఐఎంసీ డాక్టర్ల బృందం సభ్యులకు సూచించాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డికి గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు విన్నవించారు.ఆదివారం ఖమ్మం ఎంపీ కార్యాలయంలో పార్లమెంటు సభ్యులు రామసాయం రఘురాంరెడ్డిని గ్రామీణ వైద్యుల సంక్షేమ సం ఘం జిల్లా



అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్ తో కలిసి ప్రస్తుతం సమాజంలో గ్రామీణ వైద్యులు ఎదుర్కొ ంటున్న సమస్యలపై పూర్తిస్థాయిలో వివరించారు. గ్రామాలలో గ్రామీణ వైద్యులు స్వేచ్ఛగా ప్రాథమిక వైద్యం చేసుకునేందుకు ఎంపీ రఘురాం రెడ్డి రాష్ట్రంలోని ఐఎంసీ సభ్యులతో మాట్లాడి సమస్యను పరిష్కరించవ లసిం దిగా సూచించారు.ఈ విషయంపై స్పందించిన ఎంపీ రఘురాంరెడ్డి ప్ర భుత్వంతోపాటు ఐఎం సి డాక్టర్ల బృందంతో చర్చిస్తానని హామీ ఇచ్చి నట్లు సంఘం అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు తెలిపారు. అనంతరం ఈ సందరభంగా ఎంపీ రఘురాంరెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

---

# ఫేక్ కాల్స్ సందేహమొస్తే

**-కాల్స్ అటెంప్ట్ చేయకుండా బ్యాంకును సంప్రదించండి**

**-ఎస్బిఐ రీజినల్ మేనేజర్ లింగస్వామి**



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

భారతీయ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో సైబర్ మోసాల నివారణ అంశంపై అవగాహణ కార్యక్రమం ఆదివారం ఖమ్మం నగరంలోని సర్ధార్ పటేల్ స్టేడియంలో జరిగింది. ఈ మేరకు ఎస్బిఐ ఖమ్మం




రీజియన్, తరుపున రీజినల్ మేనేజర్ లింగస్వామి ప్రారంభించి మాటాడారు. గత కొంత కాలంగా సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు & అవగాహన కోసం ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహిస్తా..ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు.. అదేవిధంగా ఎటువంటి ఫేక్ కాల్స్ కు సమాధానం ఇవ్వకుండా నేరుగా బ్యాంక్ శాఖను సంప్రదించి, ఎలాంటి సందేహాలున్న కూడా వివరాలను తెలియజేసి సమాధానం పొందవచ్చన్నారు. ఈకార్యక్రమంలో మేనేజర్స్ ఇబ్రహీం, మధుబాబు, విద్యాసాగర్ వెంకటేష్ , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు సంఘటితంగా ముందుకు సాగాలి:ఆర్జేసి కృష్ణ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



మున్నూరు కాపులు సమస్యల పరిష్కారం కోసం సంఘటితం గా ముందుకు సాగాలని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండాల కృష్ణ సూచించారు. ఆదివారం మధిర మున్నూరు కాపు కులస్థుల వన సమారాధన కార్యక్రమం లో మాజీ ఎం.ఎల్. ఏ.సామినేని ఉదయభాను,కృష్ణ అతిదులు గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.మున్నూరు కాపు కులస్తులు బీసీ కులాల వారిని కూడా కలుపుకొని కులస్తుల అభివృద్ధి కి పాటుపడాలని అన్నారు.సామాజికంగా ఎదిగేందుకు రాజకీయంగా రాణించాలని సూచించారు.దీనికోసం రానున్న పంచాయతీ ఎన్నికల్లో మున్నూరు కాపు కులస్థుల ను గెలిపించు కోవాలని పేర్కొన్నారు.సమస్యలతో వచ్చే కులస్తుల కు అండగా నిలవాలని సూచించారు.ప్రతీ ఒక్కరూ చైతన్యం పెంపొందించుకుని అదేవిధంగా ఎదురయ్యే అసమానతలను ఎదురించి ముందడుగు వేయాలని అన్నారు.కులబాందవులకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్ల వేళలా సిద్ధంగా ఉంటానని చెప్పారు. అనంతరం కృష్ణ ను ఘనం గా సన్మానించారు.

# రాఘవరావు కుటుంబానికి మంత్రి పొంగులేటి పరామర్శ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) కొమరగిరి రాఘవరావు తండ్రి కొమరగిరి రంగారావు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబాన్ని మంత్రి పొంగులేటి పరామర్శించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

# యాదవ కురుమల ఐక్యత ద్వారానే రాజ్యాధికారం సిద్దిస్తుంది

### -యాదవ వన సమారాధన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, -అఖిలభారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి అయినవోలు రమేష్ యాదవ్








**ఖమ్మం,సూర్య మేజర్ న్యూస్):**

యాదవ, కురుమల ఐక్యత ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుందని, కాంగ్రెస్ పార్టీకివెన్నుదన్నుగా గొల్ల కురుమలు నిలిచారని,బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి, ఖమ్మం జిల్లా నుండి మేకల మల్లిబాబు యాదవ్ కు కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో గొల్ల కురుమలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అఖిలభారత జిల్లా యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, యాదవ యువజన అధ్యక్షు లు చిత్తారు సింహాద్రి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం యాదవ కురుమల వనసమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. వేలాదిమంది గొల్ల కురుమ సోదర సోదరీమణులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీర్ల ఐలయ్య వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన గొల్ల కురుమలకు రాజకీయంగా ప్రాతినిధ్యం కలగడం లేదని, ఎంతో ఘన చరిత్ర కలిగిన కురుమ యాదవులను నిర్లక్ష్యం చేస్తే గత ప్రభుత్వానికి జరిగిన గతే పడుతుందని, అతి తక్కువజనాభా కలిగినఅగ్రవర్ణాల వారు పదవులు అనుభవిస్తున్నారని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలోతమకు ప్రాతినిధ్యం కలిగించాలని ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో యాదవులు దేశ రాజకీయాల్ని ప్రభావితం చేస్తున్నారని ఇక్కడ అంతకంటే ఎక్కువ జనాభా ఉన్నప్పటికీ మనం ప్రభావితం చేయలేకపోతున్నామని. ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క గొల్ల కురుమ పార్టీలకతీతంగా, రాజకీయాలకతీతంగా ఐక్యంగా ఉండి మన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమురెల్లి మల్లన్న దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్,సంగె%శీ% రెడ్డి సుందర్ రాజు,గొర్ల యశ్వంత్ యాదవ్, పుచ్చకాయల వీరభద్రం దుబాకుల శ్రీనివాస్,దుబాకుల వెంకటేశ్వర్లు, లోడిగ వెంకన్న, గంగదేవుల లోకేష్,వాక దాని పుల్లారావు, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, తెల్లబోయిన రమణ, బమ్మిడి శ్రీనివాస్, బండారు ప్రభాకర్, సత్తి వెంకన్న, పొదిల సతీష్,కనక బండి విజయలక్ష్మి, ఎనుముల రుక్మిణి,కృష్ణవేణి, గుమ్మ సైదులు తదితరులు ముఖ్యులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమానికి పోరాటాలు అవసరం

### - ప్రజా పోరాటాల ప్రణాళిక రూపొందించాలి
### - చలమాల విట్టల్ రావు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



ప్రజా పోరాటాల ప్రణాళిక రూపొందించాలని 13వ డివిజన్ మహాసభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు అన్నారు. ఆదివారం పెనుబల్లి మండలంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన గ్రామాలలో తిరుగుతూ సిపిఎం పార్టీ జెండాలను ఆవిష్కరణ చేస్తూ ప్రతి గ్రామంలో బైక్ ర్యాలీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. రానున్న మూడు సంవత్సరాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ప్రజా పోరాటాల ప్రణాళికను రూపొందించాలన్నారు. 26వ తేదీ మంగళవారం పెనుబల్లి మండలంలో సప్తపది ఫంక్షన్ హాల్ లో 13వ డివిజన్ మహాసభ నిర్వహిస్తున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల నాయకత్వం వహించే ప్రతినిధులు హాజరై ఈ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు పోడు సాగుదారులు, సానుభూతి పరులు పార్టీ శాఖ కార్యదర్శులు పార్టీ క్రియాశీలక సభ్యులు మండల కమిటీ సభ్యులు విధిగా హాజరు కావాలన్నారు. ఈ మహాసభలో మండల వ్యాప్తంగా ఉన్న ఎన్నో ప్రజా సమస్యల వెలికి తీసి వాటిపై తీర్మానాలు చేసి పోరాటాలు ప్రణాళికను రూపొందించి ప్రజాసంక్షేమానికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తాండ్ర రాజేశ్వరరావు, పార్టీ మండల కమిటీ సభ్యులు కండే సత్యం, తడికమళ్ళ చిరంజీవి, చెమట విశ్వనాథం, గుడిమెట్ల బాబు, నల్లమల అరుణ ప్రతాప్, చలమాల నరసింహారావు, ఐద్వా మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి, సభ్యులు పోతిని బూచాలు, మరకాల వెంకటేశ్వరరావు,ఏసు రావు, ఆంజనేయులు, తడికమల్ల ప్రసాదు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బీద విద్యార్థినికి కొండ బోలు సురేష్ ఆర్థిక సహాయం:

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**



చదువుల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు సహాయం అందించడానికి ఎంతో మంది దాతలు సహకరిస్తున్నారని అధికంగా వెనుకబడిన విద్యార్థిని విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదని ధైర్యంగా ఉన్నత చదువులు కొనసాగించాలని మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఈరోజు వైరా లో చదువులలో ప్రతిభ కనబరుస్తూ యల్. యల్. యం. ద్వితీయ సంవత్సరం చదువుతున్న దివ్వెల జ్యోతిర్మయి అనూష కు ఖర్చులు నిమిత్తం పది వేల రూపాయాలను సోమవరం గ్రామానికి చెందిన ప్రముఖ ప్రవాస భారతీయులు కొండబో లు సురేష్ గారు వారి సోదరి కొండ బోలు లలిత గార్ల దాతృత్వంతో ఉపాధ్యాయులు జీవి సూర్యప్రకాష్ రావు,పెను గొండ ఉపేందర్ రావు గార్ల ద్వారా అనూష బీద స్థితిని,యల్. యల్.యం.చదవడానికి పడుతున్న ఆర్థిక ఇబ్బందులను తెలుసుకొని అనూషకు ఆర్థిక సహాయాన్ని వైరా మండల విద్యా శాఖా ది కారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు అనూష తల్లి వెంకట లక్ష్మి కి వైరా మండల వనరుల కేంద్రంలో లో జరిగిన కార్యక్రమం లో మాట్లాడుతూ అందజేశారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మల్లేశ్వరరావు,రామడుగు శ్రీనివాసాచారి లు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సమావేశం

**వైరాసూర్యమేజర్ న్యూస్ః**



వైరా గాంధీ చౌక్ లో తెలంగాణ ఉద్యమకారులుసమావేశం నిర్వహించారు మాజీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాదినేని సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆకాంక్షలతో 2001 సంవత్సరం నుండి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఏర్పాటు చేసామని ఈరోజు ఫోరం ఆధ్వర్యంలో కార్యచరణ గురించి చర్చించామని తెలిపారు వైరా మండలంలో మండల కమిటీ గ్రామ పట్టణ కమిటీల తో పాటు వైరా నియోజవర్గ స్థాయి నూతన అధ్యక్షులు కూడా ఎన్నుకుంటామని ఆయన తెలిపారు ఖమ్మం జిల్లా టీయూఎఫ్ అధ్యక్షులు పసుపులేటి వాసరయ్య ఆధ్వర్యంలో ఈనెల 27వ తారీకు నుండి ఉద్యమకారుల పాదయాత్ర కరీంనగర్ నుండి వేములవాడ వరకు సాగే యాత్రను జయప్రదం చేయాలని ఆయన తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల విషయంలో ఇచ్చిన వాగ్దానం నెరవేర్చాలని సత్యనారాయణ తెలిపారు ఈ కార్యక్రమంలో కనిగంటి హుస్సేన్ దొంతు నరసింహ రావు భూక్య వెంకన్న కన్నెగంటి వెంకటేశ్వర్లు రాయి హుస్సేన్ చింతపల్లి జయరాజు ఏపూరి గోపాలరావు బచ్చు రమణ పాశం శ్యాం కుమార్ ఎర్రమల కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక గాంధీ విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మట్టా దంపతులు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



కేరళలో వయనాడ్ పార్లమెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన ప్రియాంక గాంధీ విజయం సాధించడం పట్ల ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ హర్షం వ్యక్తం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటిసారి ప్రత్యక్ష రాజకీయాల్లో అరంగేట్రం చేసిన ప్రియాంక గాంధీ అత్యధిక ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం పట్ల అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం, వారసత్వం పట్ల ఎంత విధేయత చూస్తున్నారో మరోసారి నిరూపితం అయినదని ఆశాభావం వ్యక్తం చేశారు పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి న్యాయబద్ధంగా గెలవలేదని ఆరోపించారు. దీనికి నిదర్శనమే ఎంతోవిద్యావంతులైన కేరళ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండటంతో తెలుస్తుందని అన్నారు రాజ్యాంగ పరిరక్షణ గాంధీ కుటుంబంతోనే సాధ్యమని కేరళ ప్రజల విశ్వసిస్తున్నారని తెలిపారు ప్రియాంక గాంధీ కి అత్యధిక ఓట్ల మెజారిటీ ఇచ్చి గెలిపించిన వయనాడ్ ప్రజలకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# క్లాస్ మెంట్ కుటుంబాన్ని ఆదుకున్న తోటి మిత్రులు

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



తమతో చదువుకున్న క్లాస్మేట్ అకాల మృత్యువాత పడటంతో అతని కుటుంబాన్ని అతనితో పాటు చదువుకున్న క్లాస్మేట్స్ ఆదుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి మండలం లోని కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అబ్బాస్ పురం గ్రామానికి చెందిన ధరావత్ కృష్ణ ప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. 2006 లో కొమ్మినేపల్లి హైస్కూల్లో ఎస్ ఎస్ సి చదివారు. మృతి వార్త తెలుసుకున్న ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులు ఆదివారం కృష్ణ ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు .వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లాస్మేట్స్ భూక్యా నాగేంద్రబాబు, కానుగుల సత్యనారాయణ, ధరావత్ రాము, లావుడియా వీరభద్రం ,ధరావత్ విన్నిబాబు, శ్రీరామ్ సతీష్, పందుల వెంకటేశ్వర్లు, గుగులోతు ఉపేందర్, అంబడిపూడి రాజేష్, బానోతు రాజశేఖర్ స్థానిక పెద్దలు ధరావత్ లాలు నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.

## వందేళ్లుగా పేదల పక్షాన పోరాడిన సిపిఐ

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** వందేళ్లుగా పేదల పక్షాన పోరాడిన సిపిఐ కి ఘనమైన చరిత్ర ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు.ఆదివారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రామిక ప్రజల దళిత, బహుజనుల, బడుగు, బలహీనవర్గాల హక్కుల కోసం సమసమాజ స్థాపన ఏర్పడాలని సమాజంలో కులవివక్షత, ఆర్థిక, సాంఘిక సమానతలు తొలగిపోవాలని సిపిఐ పోరాటాలు చేస్తుందన్నారు. వందేళ్ళలో ఎన్నో చారిత్రాత్మక పోరాటాలుచేసిందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించినప్పుడల్లా సిపిఐ ప్రజల పక్షాన నిలిచిందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయంటే భారత కమ్యూనిస్టు పార్టీ పోరాట ఫలితమే అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు తోట రామాంజనేయులు ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు గాదె లక్ష్మీనారాయణ సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మానుకోటలో మహాధర్నా తరలిరాండి-.. బీఆర్ఎస్..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్24)పేద గిరిజన,దళిత రైతులపై దమనకాండను నిరసిస్తూ ఈనెల 25న మానుకోట (మహబూబాబాద్)లో మహాధర్నా జరుగుతుందని దానిని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు దిశ కమిటీ మాజీ సభ్యులు లాకావత్ లక్ష్మన్ కోరారు.ఆదివారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజాపాలన ,ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డి ఉపన్యాసాలు ఇస్తున్నారని అచరణలో నిరంకుశంగా వ్యవహరిస్తున్నారన్నారు. రైతు సమస్యలపై ధర్నాకు కోర్టు జోక్యం చేసుకునేంత వరకు అనుమతి ఇవ్వలేదన్నారు.కాంగ్రెస్ పాలనకు అన్ని వర్గాల ప్రజలలో అగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయన్నారు.రైతులకు రైతు భరోసా,రుణా మాఫీ చేయలేని సీఎం రేవంత్ రెడ్డి పేదల భూములను లాక్కోవటానికి వేస్తున్న ఎత్తులను తిప్పికొట్టాలన్నారు.మానుకోట మహాధర్నకు తరలిరావాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు విచారం వ్యక్తం చేస్తు సంతాపం తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుపడిన అబ్బయ్య సేవలు మరువలేనివి అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధిలో తన ముద్ర వేశారని అలానే ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి ఆయన అహర్నిషలు కృషి చేశారన్నారు. 2009లో తాను ఖమ్మం నుంచి ఎంపీగా గెలిచిన సమయంలో అబ్బయ్యకు ఇల్లందు నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున టికెట్ ఇప్పించి ఎమ్మెల్యేగా గెలిపించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ గుర్తు చేసుకున్నారు. అబ్బయ్య మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సంతాపం తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

# గురుకులాల్లో,వసతి గృహాల్లో సమస్యలతో విద్యార్థుల అవస్థలు

**-సమస్యలు పరిష్కరింకపోతే పోరాటం**

**-తప్పదు..పీడీఎస్‌యూ**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణి(కారేపల్లి నవంబర్24 )ప్రభుత్వ, గురుకులాలు,వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు సమస్యలతో సహవాసం చేస్తున్నారని పీడీఎస్‌యూ,పీవోడబ్ల్యు ఖమ్మం జిల్లాకార్యదర్శులు జి.మస్తాన్,వై.జానకి లు ఆవేదన వ్యక్తం చేశారు.సింగరేణిలోని ఎస్టీ బాలికల వసతి గృహాన్ని పీడీఎస్‌యు ,పీవోడబ్ల్యు బృందం ఆదివారం పరిశీలించింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలల కావస్తున్న విద్యార్థులకు ఇవ్వాల్సిన ఉపకార వేతనాలు,ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.మెస్ చార్జీలు పెంచినట్లు ప్రకటనలు ఇచ్చినా దాని అమలు జరగటం లేదన్నారు. చలికాలంలో హాస్టల్ విద్యార్థులకు అందించాల్సిన దుప్పట్లు ఇవ్వక పోవటంతో చలికి అవస్థలు పడుతున్నారన్నారు.హాస్టల్స్‌లో గదులకు తలుపు,కిటికీలు లేని దుస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజు దోపిడికి పాల్పడుతుండటమే సరైన సంరక్షణ లేక విద్యార్థులు ప్రాణాలన సైతం పోతున్న ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తుందన్నారు.విద్యారంగ సమస్యలపై పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఉద్యమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు భాను, గాంధీ తదితరులు పాల్గన్నారు.

# మాలల సింహగర్జనను విజయవంతం చేయండి

**- హలో మాల.. ఛలో హైదరాబాద్**

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



డిసెంబర్ 01న సికింద్రాబాద్ లోని పెరేడ్ గ్రౌండ్ లో జరగనున్న మాలల సింహ గర్జన హలో మాల... ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని మండల ంలోని అన్ని గ్రామాల మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల కన్వీనర్ బందెల ముత్తయ్య తెలిపారు.

ఆదివారం బోనకల్ లోని స్థానిక సాయిబాబా కళ్యాణ మండపంలో మాలల మహానాడు మండల కమిటీ సమావేశం జరిగింది. మాలల సింహగర్జన కార్యక్రమంపై కొంతమంది చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని మాల సోదరులకు ఆయన విజ్ఞప్తి చేశారు. మాలల సింహగర్జన కార్యక్రమ పోస్టర్ లను మాల మహానాడు నాయకుల సమక్షంలో విడుదల చేశారు. అనంతరం బోనకల్ మండల మాల మహానాడు నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా మర్రికట్ల సంజీవరావు ప్రధాన కార్యదర్శిగా కటికల శ్యాంబాబు, ఉపాధ్యక్షులుగా నిమ్మ తోట రవికుమార్, కొట్టె సునీల్ కుమార్ గుజ్జర్లపూడి వినయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో మాల మహానాడు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో కుల వివక్షత దారుణం

**-ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేధిక జిల్లా కన్వీనర్ బాణోత్ భద్రునాయక్**



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):** మత సామరస్యానికి చిరునామాగా ఉన్న ఖమ్మం జిల్లాలో కుల వివక్షత జాఢ్యం వెలుగుచూడడం దారుణమని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేధిక జిల్లా కన్వీనర్ బాణోత్ భద్రునాయక్ ఆదివారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కరుణగిరి ప్రాంతంలోని ఒక అపార్ట్ మెంటులో మాత్రమే ఇలాంటి ఉదంతం చోటుచేసుకుందని, మరెక్కడా లేదని భావించడం తప్పని ఖమ్మంలోని చాలా ప్రాంతాలలో వెలుగు చూడని కుల వివక్షత దాగిఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కడో హైదరాబాదు లేదా కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్ నగర్ ప్రాంతాల్లో మాత్రమే మత కలహాలు జరగడం, కుల వివక్షత ఘటనలు చోటుచేసుకోవడం చాలా సార్లు మనం గమనించి ఆశ్చర్యపోతున్నామని, నిజానికి ఇది ఖమ్మంలో కూడా ఎప్పటినుండో కానరాకుండా జరుగుతోందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అంటే చిన్నచూపుకు కారణం గత దశాబ్ద కాలం నుంచి బాగా పెరిగిన బీజేపీ ప్రాబల్యం దీనిని ఖమ్మం జిల్లాలోని కుల ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించడమే కాకుండా, దీనిపై ఒక కార్యాచరణను రూపొందించాలని కోరారు. మతతత్వ, కులతత్వ, విక్షను ప్రదర్శిస్తున్న నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## అంబటి వీరయ్య కుటుంబానికి పొంగులేటి పరామర్శ

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:** స్వాతంత్ర సమరయోధులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు అంబటి వీరయ్య చిత్ర పటానికి నాగులవంచ గ్రామంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అంబటి వీరయ్య కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పొంగులేటి క్యాంప్ ఇంచార్జి దయాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కిలారు మనోహర్,కూరపాటి కిషోర్, శేఖర్ రెడ్డి, బొర్ర ప్రసాద్, కాండ్ర పిచ్చయ్య, నారపోగు కొండల్ రావు,కంభం వీరభద్రం,నారగాని శ్రీను,యల్లంపల్లి అప్పారావు,ఆలస్యం బసవయ్య, వెచ్చా మంగపతిరావు, అంబటి లచ్చయ్య,అంబటి శరత్ , ముత్తినేని వెంకటేశ్వరావు,సిలివేరు శంకర్,కంభం నాగేశ్వరావు, నెల్లూరి రమేశ్,యలంపల్లి సతీష్,మండల టీడీపీ కార్యదర్శి తేలుకుంట్ల శ్రీనివాసరావు,విశ్రాంత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ పరిరక్షణ ఎస్ఎఫ్ఐ బాధ్యత

**-రాజ్యం... మతం ఒక్కటి కాదు, -రాజ్యాంగ పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో బీజాలు**

**-సమాజం పట్ల స్పందించే గుణాన్ని ఎస్ఎఫ్ఐ కల్పిస్తోంది..**

**-భారత రాజ్యాంగం మతానికి కాదు... మతోన్మాదానికే వ్యతిరేకం**

**-ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు ప్రొఫెసర్ నాగేశ్వర్, వి. కృష్ణయ్య**

**-1500 మంది వరకు హాజరు... ,-భారతదేశం కార్పొరేట్ల రాజ్యమైంది..**

**-ఆటపాటలతో ఉత్సాహంగా సాగిన సమ్మేళనం**





**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:**

రాజ్యాంగ పరిరక్షణ ఎస్ఎఫ్ఐ బాధ్యత అన్ని, గాంధీజీ చెప్పినట్లు రాజ్యం.. మతం ఒక్కటి కాదని ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి, ప్రముఖ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం బీజాలు వేయాలన్నారు. భారత రాజ్యాంగం మతానికి కాదు... మతోన్మాదానికే వ్యతిరేకమని తెలిపారు. సమాజం పట్ల స్పందించే గుణాన్ని ఎస్ఎఫ్ఐ కల్పిస్తోందని తెలిపారు. ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్ ఏచూరి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ విజయవాడ మహాసభ ఓ నినాదం ఇచ్చింది... 'ఎస్ఎఫ్ఐ స్టూడెంట్ ఈజ్ ఏ కంప్లీట్ స్టూడెంట్' అని నమ్మితే మనం ఎక్కడున్నా ఎస్ఎఫ్ఐ విలువలతో నడుచుకునే అవకాశం లభిస్తుందన్నారు. సమాజం పట్ల స్పందించటమనేది మనకు ఎస్ఎఫ్ఐ నేర్పిందన్నారు. మరో రెండు రోజుల్లో భారత రాజ్యాంగ స్వర్ణోత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఈ ఆత్మీయ సమ్మేళనం ఓ చారిత్రకతను సంతరించుకుందన్నారు. ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం తెలుగునాట రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమానికి బీజాలు వేయాలన్నారు. రాజ్యాంగ విలువలపైన ఎందుకు ఉద్యమం జరగకూడదు అని ప్రశ్నించారు. మతాన్ని విద్వేషంగా వాడుతున్న వారితో ఏ రకంగా ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో పోరాడామో... ఇప్పుడు కూడా ఆ మత విద్వేషాలకు వ్యతిరేకంగా ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఒక అంకురార్పణ కావాలన్నారు. మత విద్వేషాలను వ్యతిరేకించే శక్తి రాజ్యాంగానికి ఉందన్నారు. భారతరాజ్యాంగం మతానికి వ్యతిరేకం కాదన్నారు. జస్టిస్ చిన్నపరెడ్డి ఒక తీర్పులో లౌకిక రాజ్యాంగం మతాతీత సమాజాన్ని కాదు... మతాతీత రాజ్యాన్ని కోరుతుందన్నారు. రాజ్యానికి మాత్రం మతం ఉండకూడదన్నారు. గాంధీ మహాత్ముడు ప్రపంచ నాగరికతలో ఎక్కడ కూడా మతం... దేశం ఒక్కటి కాదన్నారని తెలిపారు. రాజ్యాంగ పరమైన ఆలోచనలను కల్పించడానికి ఈ సమ్మేళనం దోహదపడితే ఇదీ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం తెలుగునాట రాజ్యాంగ పరిరక్షణకు బీజాలు వేయాలనేది తన కోరికగా చెప్పారు. 'రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం... రాజ్యాంగం పిలుస్తోంది' సమాజం పట్ల స్పందించే గుణాన్ని ఎస్ఎఫ్ఐ ఇచ్చిందన్నారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే నినాదాన్ని ఎస్ఎఫ్ఐ ఇచ్చిన రోజు దాని లోతు తెలియకపోవచ్చు కానీ ప్రస్తుత సమాజంలో దాని ఆవశ్యకత ఏంటో బోధపడుతోందన్నారు. ఎస్ఎఫ్ఐ ఉద్యమ సమయంలో భారత రాజ్యాంగంలోని మౌలిక విలువల ం... మతం, లౌకికతత్వంపై ఘర్షణ పడ్డామన్నారు. ఇప్పుడు ఆ ఘర్షణ విశ్వరూపం చూస్తున్నామన్నారు. మత విశ్వాసాలున్న ప్రజల ందర్నీ తాము వ్యతిరేకించాల్సిన అవసరం లేదు... కానీ మతం ఆధారంగా రాజకీయ సమీకరణాలు, సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టడాన్ని, మతాన్ని జాతీయతతో ముడిపెట్టే ఆలోచనలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. మన పోరాటం మతంపైన కాదు..మత ఉన్మాదం పైన



అన్నారు. మత విద్వేషంపైనే జరిపే పోరాటంలో ఆఖరికి శ్రీ కృష్ణ పరమాత్మ కూడా కలిసి వస్తాడన్నారు. భగవద్గీత ఏడో అధ్యాయం 21వ శ్లోకంలో శ్రీ కృష్ణుడు 'ఎవరికి ఎవరియందు భక్తి విశ్వాసాలు కలిగి ఉన్నా... వారిలో వారియందు భక్తి విశ్వాసాలను నేనే కల్పిస్తాను.. అర్జున' అన్నారు. క్రీస్తును నమ్మేవాళ్లకు ఏసు పైన, అల్లాను విశ్వసించే వారికి అల్లాపైన విశ్వాసాన్ని కృష్ణుడే కల్పిస్తాడు... ఇక విద్వేషాలకు చోటెక్కడిదీ..? అని ప్రశ్నించారు. 'ఎవరు కరుణతో..దయతో.. నిర్మలమైన మనస్సుతో..' నన్ను సేవిస్తారో వారే నాకు అంత్యంత ప్రీతిపాత్రులని కృష్ణుడు స్పష్టం చేసినట్లుగా వివరించారు. అందుకే మత విశ్వాసాలు కలిగివున్న వారితో కాదు... మత విద్వేషాలు రెచ్చగొట్టే వారితో ఏ రకంగా ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో పోరాడామో ఇప్పుడు కూడా మత విద్వేషాల ఆలోచనలకు వ్యతిరేకంగా ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఒక అంకురార్పణ కావాలన్నారు. రాష్ట్రాల రాజకీయ ఉనికి పైన, న్యాయవ్యవస్థ స్వయం ప్రతిపత్తిపైన, భారతీయత భావనపైన దాడి జరుగుతోందన్నారు. ఆర్థిక అసమానతలు రూపుమాయాలని, గంటకు గౌతమ్ అదానీ రూ.1600 కోట్లు సంపాదిస్తున్నారని, కానీ దేశంలో కటిక పేదరికంలో మగ్గేవారు అనేక మంది ఉన్నారని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం తెలుగునాట రాజ్యాంగ పరిరక్షణకు బీజం వేయాలనేది తన కోరికగా చెప్పుకొచ్చారు.

**భారతదేశం కార్పొరేట్ల రాజ్యం:వి. కృష్ణయ్య**

మోడీ అధికారంలోకి వచ్చాక భారతదేశం కార్పొరేట్ల రాజ్యంగా మారిందని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ కార్యదర్శి వి.కృష్ణయ్య అన్నారు. ఎస్ఎఫ్ఐ అంటే ఆకాశం ఎంత ఎత్తు ఉందో అంత ఎత్తున ఆలోచించమనే భావోద్వేగం, అధ్యయనం పోరాటం నినాదం...మా దేహం ముక్కలైనా ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమని చెప్పిన సిద్ధాంతం అన్నారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం మూడు లక్ష్యాలు ఢిల్లీలో మోడీ వచ్చాక ప్రమాదంలో పడ్డాయన్నారు. భారతరాజ్యాంగాన్ని ఎలా కాపాడుకోవాలో మనందరికీ సీతారాం ఏచూరి విప్పిచెప్పారన్నారు. మోడీ పదేళ్లలో 252 చట్టాలు చేశారని, వీటి ద్వారా దేశంలో కార్పొరేట్ కంపెనీలు మన జీడీపీలు 3.5 ట్రిలియన్ డాలర్స్, 50శాతం కార్పొరేట్ కంపెనీల వాటా అయిందన్నారు. రైతుల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులన్నింటిపై కార్పొరేట్ కంపెనీల పెత్తనమేనని తెలిపారు. ప్రజల చేతుల్లో ఉండాల్సిన స్వాతంత్ర్యం ఇప్పుడు ఎవరి చేతుల్లో ఉందని ప్రశ్నించారు. భారత స్టాక్ మార్కెట్లోని 1500 కంపెనీల్లో 50 శాతం కార్పొరేట్ వాటాగా సీతారాం ఏచూరి స్పష్టం చేశారన్నారు. ప్రజలందరీ స్వాతంత్ర్యం కార్పొరేట్ స్వాతంత్రంగా మారుతోందన్నారు. ప్రజాస్వామ్యయుతంగా నడవాల్సిన పార్లమెంట్ పది బాడీలన్నీ మోడీ, ఆర్ఎస్ఎస్ ఏ నిర్ణయం చేస్తే ఆ ప్రకారం జరగాల్సిందేనన్నారు. రాష్ట్రాల హక్కులను కూడా హరించి వేస్తున్నారని, చివరకు పంట కాల్వల్లో పారే నీరు కూడా తమ నియంత్రణలో ఉంటుంది, దానికి కావాల్సిన డబ్బులు పంపించమని రాష్ట్రాలకు కేంద్రం అల్టిమేటం జారీ చేసిందన్నారు. దేశంలోని 11 కోట్ల హెక్టార్ల భూములను రెండేళ్లలో డిజిటలైజ్ చేయాలని కేంద్రం ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. రాజ్యాంగమైనా ఉంటుందా..? అంటే ఉండకూడదూ అని బీజేపీ, ఆర్ఎస్ఎస్ నిర్ణయించుకున్నాయన్నారు. పెట్టుబడిదారి మార్కెట్ కోసం ప్రపంచాన్ని అణుయుద్ధం వైపు పయనింప జేస్తున్నారన్నారు. సోషలిజం వైపుగా ఈ ప్రపంచాన్ని నడిపించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వామపక్షాలు మినహా మిగిలిన రాజకీయ పార్టీలు అవినీతి చేస్తే తప్ప నడవలేని పరిస్థితి ఉందన్నారు.లి

**1500 మంది హాజరు...**

ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి 1500 మంది వరకు హాజరయ్యారు. ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులు, ఇప్పుడు ప్రజాప్రతినిధులుగా ఉన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమలరాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, నంది అవార్డు గ్రహీత దేవేంద్ర తదితరులు ప్రసంగించారు. ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులు ఆలపించిన గేయాలు, చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భారతీయతకు భాష్యం, నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ ప్రచురించిన సీతారాంఏచూరి, జనవిజ్ఞాన వేదిక జీవ పరిణామం తదితర పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు. దీనికి ముందు ఎస్ఎఫ్ఐ జాతీయ మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి, ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శి మాటూరి రామచంద్రరావు సహా అసువులు బాసిన ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులకు సంతాపం తెలుపుతూ తీర్మానాన్ని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి ఏజే రమేష్ ప్రవేశపెట్టారు. దీనికి ముందు ఎస్ఎఫ్ఐ పతాకాన్ని సీనియర్ పూర్వ విద్యార్థి కొండపల్లి పావన్ ఆవిష్కరించగా... మరో విద్యార్థి ఉన్నం లక్ష్మీనారాయణ రాజ్యాంగ ప్రవేశిక పఠనం ప్రతిజ్ఞ చేయించారు. ఎస్ ఎఫ్ ఐ పూర్వ విద్యార్థుల వేదిక కన్వీనర్ ఎం.సుబ్బారావు, ఎస్ఎఫ్ఐ ఆత్మీయ సమ్మేళనం కన్వీనర్ వెల్లంపల్లి శ్రీనివాసరావు, అద్దంకి విప్లవ్ కుమార్, అనురాధ, కళ్యాణం వెంకటేశ్వరరావు అధ్యక్షవర్గంగా ఈ ఆత్మీయ సమ్మేళనం కొనసాగింది.

## పరిమి గుట్ట దత్తాత్రేయుడికి ప్రత్యేక పూజలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



శ్రీ దత్తాత్రేయ స్వామివారిని దర్శించి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదా శ్రీనివాసరావు స్వామి ఆధ్వర్యంలో పెనుబల్లి మండలం యడ్ల బంజర్ గ్రామ పరిధిలోని పరిమి గుట్టపై కొలువైయున్న దత్తాత్రేయ స్వామివారిని పెనుబల్లి గ్రామ భక్తులు దర్శించుకున్నారు. పరిమి గుట్ట దత్తాత్రేయ స్వామికి ప్రతీ సంవత్సరం కార్తీక మాసంలో నిర్వహించే ప్రత్యేక పూజల్లో భాగంగా పెనుబల్లి గ్రామ భక్తులు దత్తాత్రేయ స్వామికి అభిషేకం, దూపదీప నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారి అన్న ప్రసాదాన్ని కార్తీక వన ప్రసాదంగా స్వీకరించారు.

## అంగరంగ వైభవంగా మండల విశ్వ బ్రాహ్మణుల వన సమరాధన కార్యక్రమం

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 24 :**





ఖమ్మం రోడ్డులో గల కృష్ణ మ్యాంగో మార్కెట్ యార్డు వెనుక భాగంలో గల సీతారామయ్య మామిడి తోటలో ఆదివారం మండల విశ్వబ్రాహ్మణుల వనసమరాధన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అందులో భాగంగా మండల విశ్వబ్రాహ్మణుల ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైనారు . కుటుంబ సమేతంగా అందరూ ఈ కార్యక్రమానికి హాజరై వారు విందును ఆరగించారు. అనంతరం నృత్యాలు ఆటలు పాటలతో వారు మైమరిపించారు ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి పుల్లచారి, రామడుగు పురుషోత్తమాచారి ,పోతుగంటి తిరుమలా చారి, పోతుగంటి బ్రహ్మం ,రాంపల్లి నాగచారి ,సత్తెనపల్లి కృష్ణమాచారి, ఎల్లదందుల రామాచారి , మండలంలో వివిధ గ్రామాలనుండి పలువురు విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపుల ఐక్యత మన ధ్యేయం..





**కాపులకు న్యాయం జరగాలంటే పోరాటం తప్పదు ..**

**మున్నూరు కాపు కులస్థుల అందరికీ ఆదర్శంగా ఉండాలి..**

**కార్తీక వన సమారాధన మహోత్సవంలో**

**ఎంపీ వదిరాజు రవిచంద్ర, మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు.**



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** మ్మున్నూరు కాపుల ఐక్యత మనధ్యేయమని..అన్ని కులాలను మతాలను గౌరవిస్తూనే మున్నూరు కాపులు అభివృద్ధి సాధించాలని,అందరికీ ఆదర్శంగా నిలవాలని ఎంపీ వదిరాజు రవిచంద్ర, మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మండలాపరిధిలో జరిగిన మున్నూరు కాపు కార్తీక వన సమారాధన మహోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు.విద్యా, వైద్యం, రాజకీయ రంగాల్లో అభివృద్ధి సాధించి సమాజంలో ముందు వరుసలో నిలవాలని ఆకాక్షించారు.రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన మున్నూరు కాపులకు రాజకీయాల్లో న్యాయం జరగాలంటే కలసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు... అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే ప్రజలకు సేవ చేసే అవకాశం లభిస్తుందని ... అందుకోసం కాపులంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. తాము ఏ పార్టీలో ఉన్న ప్రజలకు మేలు చేసినప్పుడే అందరు గుర్తుంచుకుంటారని అప్పుడే కులం ప్రతిష్ట పెరుగుతుందని గుర్తు చేశారు.. కార్యక్రమానికి ముందుగా శివపార్వతులకు కార్తిక దీపారాధనలు, గోపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. అనంతరం కులస్తులంతా సామూహిక వన భోజనాలు చేసి ఆహ్లాద వాతావరణంలో గడిపరు. ఈ వన సమారాధనలో మాజీ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావురాష్ట్ర మార్కెట్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, బిజెపి జిల్లా అధ్యక్షులు కె.విరంగా కిరణ్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు,నాయకులు ఆళ్ళ మురళి, బీమా శ్రీధర్, బండారి రుక్మాంగధర్ , బాలిశెట్టి సుందర్రాజు, వల్లాల ప్రసాద్, లింగాల గోపాలకృష్ణ, మ్. సత్యనారాయణ, వల్లాల ప్రసాద్, జోగం తారక్, కే. గణేష్, ఆది కోటేశ్వరరావు, బండి విజయభాస్కర్, దోర్నాల పాపారావు, సైన్న రాజు, ఎస్ సత్యనారాయణ, ఏం అశోక్, ఎం కిష్టయ్య, కే కొమరయ్య, తోట దేవి ప్రసన్న, కాపు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం మహాసభలు అంటేనే ప్రజా సమస్యల ఎజెండా ఆరు గ్యారెంటీన్లు కచ్చితంగా అమలు చేయాలి





**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు**

**కరకగూడెం: సూర్య (మేజర్ న్యూస్ )** సిపిఎం మహాసభలు అంటేనే ప్రజాసమస్యలు ఎజెండాగా చర్చ ఉంటుందని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు ఆదివారం పార్టీ మూడో మహాసభ కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ కుంజ కృష్ణకుమారి ప్రాంగణంలో ఒకే నరసింహ రావు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా అమరవీరులకు పూలతో జోహార్లు అర్పించారు అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా అమలు చేయాలని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందిందని అన్నారు ఇచ్చిన ఆర్గారంటీల్లో సగం మాత్రమే అమలవుతున్నాయని మిగతా వాటిని ఎప్పుడు అమలు చేస్తారు తెలపాలని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు డిసెంబర్ నెలలో ఏడాది పూర్తవుతున్న సందర్భంగా వాగ్దానాల అమలుపై ఉద్యమాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న మాట్లాడుతూ మండలంలోపోడు భూముల పోరాటం ద్వారా రైతులుగా మార్చిన ఘనత సిపిఎంకే ఉందని పట్టాలు సాధించడంతోపాటు తునికి ఆకు బోనస్సు మంచినీరు రోడ్లు ఇతర వలస ఆదివాసి గ్రామాల సమస్యలపై నిక్కచ్చిగా పోరాడిన పార్టీ సిపిఎం అని సిపిఎం పార్టీ మండలంలో ప్రజా పోరాటాలను విశిష్టపరిచాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాసరావు కొమరం కాంతారావు సర్ప సత్యం బిలపాటి శంకరయ్య కనితి రాము కోవాసి వెంకటేశ్వర్లు అడమయ్య పద్దం బాబురావు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పొంగులేటి ని మర్యాదపూర్వకంగా కలిసిన బాలు నాయక్

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)** పాల్వంచ యన్.యమ్.డీ.సీ లో విధులు నిర్వహిస్తూ,ప్లాంట్ ఐ.యన్.టీ.యూ.సీ ప్రధాన కార్యదర్శి బాలు నాయక్ ఈ నెల 30 న పదవీ విరమణ పొందానున్నారు. ఈ సందర్భంగా డిసెంబర్ ఒకటిన రిటైర్మెంట్ ఫంక్షన్ కు మంత్రిని ఖమ్మం మంత్రి క్యాంప్ ఆఫిస్ లో బాలు నాయక్ కలిసి రావాలని సాధారంగా ఆహ్వానించి,బొకే అంద జేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జాలె జానకి రెడ్డి,భావ్ సింగ్ నాయక్,జగదీష్ నాయక్ ఉన్నారు.



## మాజీ ఏమ్మెల్యే ఊకె అబ్బాయ్య మృతికి నివాళులు అర్పించిన దేశం పార్టీ నేతలు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) :** ఇల్లందు మాజీ శాసనసభ్యులు ఊకే అబ్బయ్య అనారోగ్యంతో హైదరాబాద్ హాస్పిటల్ లో స్వర్గస్తులైనారని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశి ఆధ్వర్యంలో దేశంపార్టీ నేతలు అబ్బయ్య [illegible] హనుమంతలపాడుకు వెళ్లి ఆయన పార్దివదేహానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మ విశ్రాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు తమ పార్టీ తరపున తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్బంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తరపున రెండు సార్లు ఇల్లందు నియోజకవర్గం నుండి పోటీ చేసే అవకాశం ఇచ్చింది అని 2009లో తెలుగుదేశం పార్టీ నుండి ఏమ్మెల్యే గా అబ్బాయ్య గెలిచారని అన్నారు. గిరిజన ప్రాంతంలో వారి కోసం అనేక పోరాటాలు చేశారని కార్మిక నాయకుడిగా, సర్పంచ్ గా, 3సార్లు ఏమ్మెల్యే గా అనేక సేవలు చేశారని తెలిపారు.ఎంత ఎదిగిన ఒదిగుండే మనసత్వం కలిగినగొప్ప మనిషి అని అన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని పార్దిస్తున్నట్టు వారు తెలిపారు, అబ్బయ్య మృతికి సంతాపం తెలిపిన వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు ,పాలమాలు బాలకృష్ణ,కారు నర్సన్న, చాందావత్ రమేష్ బాబు, శ్యామ్ తీవరి, చెలిమల బాబు,ఉప్పునూతల రాజేందర్,మాటేలా రత్నాకర్,దాసరి గోపాలకృష్ణ, హైమద్, లింగయ్య, శ్రీహరి, ప్రణయ్, నవీన్, శ్రీవెద్ తదితరులు వున్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లో ప్రచారం చేయాలి

**డీసీఎం ఎస్ చైర్మన్ కొత్వాల**



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం గత ఒక సంవత్సరం పాలనలో చేపట్టిన ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో ప్రచారం చేయాలనీ డీసీఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్ర ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రచారం చేపట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ఆదివారం పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం లో తెలంగాణా సాంస్కృతిక సారధి కళాకారుల వాహన ప్రచారాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్నీ వర్గాల ప్రజలకు, రైతులకు, మహిళలకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, కళాకారులు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, మాజీ జెడ్పీ టీసీ యర్రంశెట్టి ముత్తయ్య, నందా నాయక్, కాంగ్రెస్ నాయకులు కోండం పుల్లయ్య, చాడపల్లి వెంకటనారాయణ, బానోత్ బాలాజీ నాయక్, గంధం నర్సింహారావు, సాంస్కృతిక సారధి కళాకారుల టీం లీడర్ కాంపల్లి బాబు, అలవాల కృపానందం, గోవిందా గురవయ్య, షేక్ ముస్తా, మిట్టపల్లి నరేందర్, స్నేహ, కౌసర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ సీసీ డే



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** యువతకు క్రమశిక్షణ కలిగిన బాధ్యతాయుతమైన దేశ భక్తి గల పౌరులుగా తీర్చిదిద్దడంలో నేషనల్ క్యాడెడ్ కార్ప్స (ఎన్ సీసీ ) ఎంతో కీలకమైనది. అలాంటి ఎన్సిసి డే ని శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నేషనల్ ఫౌండేషన్ ఫర్ కమ్యూనల్ హార్మోని కింద హింసుకు గురైన బాల బాలికలకు అలాగే అనాధ పిల్లలకు సహాయం అందించేందుకు కళాశాల ఎన్సిసి క్యాడేట్స్ కొత్తగూడెం పట్నంలో కొంత ఫండ్ కలెక్ట్ చేసి ఆ మొత్తాన్ని సహాయాన్ని 11 తెలంగాణ ఎన్సిసి బెటాలియన్ ఖమ్మం కు పంపించడం జరిగింది, అలాగే పట్నంలోని వృద్ధుల కు పండ్లను పంచడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనజ ఎన్సిసి క్యాండిడేట్స్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పూర్ణచంద్రరావు, డాక్టర్ జి మధు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బ్రాహ్మణుల కార్తీక మాస సమారాధన

## - హాజరైనా ఎమ్మెల్యే కూనం నేని





**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) :** బ్రాహ్మణుల కార్తీక మాస సమారాధన రైటర్ బస్తి లోని గణేష్ టెంపుల్ ఆవరణలో ఆదివారం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా శాసన సభ్యులు కూనమునేని సాంబశివరావు హాజరై అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రాహ్మణలెప్పుడూ సమాజహితమే కోరుకుంటారని, సమ సమాజ స్థాపన కోసం పోరాడిన బ్రాహ్మణ ప్రముఖుల ను ఈ సందర్భంగా గుర్తుచేశారు. సర్వదేవభట్ల, పర్సా, మంచికంటి, శేషగిరావు, విఠల్ రావు, నర్సింంహారావు గార్ల త్యాగాలు చిరస్మరణీయమని తెలిపారు.ప్రస్తుత పరిస్థితులలో బాగా వెనుకబడిన సామాజిక వర్గాల లో బ్రాహ్మణులు కూడా ఉన్నారని, వారిలో పేదవారికి తాను అండగా ఉంటానని హామి ఇచ్చారు. స్థలం ఉన్న పేదవారికి ఇల్లు కట్టుకోవడంలో ప్రభుత్వ సాయం లభించేట్లు ప్రయత్నం చేస్తానని సభ్యుల హర్షధ్వానాల మధ్య హామి ఇచ్చారు. అనంతరం ప్రముఖ నాయకులు సాబిర్ పాషా మాట్లాడుతూ సమ సమాజం కోరుకునే బ్రాహ్మణ సామాజిక వర్గానికి తమ మద్దతు ఉంటుందని తెలిపారు.తదనంతరం బ్రాహ్మణ సమాఖ్య నూతన కార్యవర్గ ప్రతినిధులు శాసన సభ్యులు సాంబశివరావు ని సత్కరించారు.

# ఈ నెల 26న జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా ను జయప్రదం చేయండి

## ఏ ఐ కే ఎం ఎస్, ఐఫ్ టీ యూ




**కొత్తగూడెం సింగరేణి సూర్య (మేజర్ న్యూస్) :** కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నవంబర్ 26న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని అఖిల భారత రైతుకుల సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు తుపాకుల నాగేశ్వరావు,భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టీ యు జిల్లా కార్యదర్శి కే సారంగపాణిలు పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లిఏఐకేఎంఎస్-ఐ ఎఫ్ టి యు ముఖ్య కార్యకర్తలు సమావేశం జిల్లా కోశాధికారి మోతుకూరి మల్లికార్జునరావు,ఎస్.కె ఉమర్ అధ్యక్షతన ఆదివారం రైటర్ బస్తీలోని ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో జరిగింది. కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారని,తీవ్రంగా నష్టపోతున్నారని అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50% అదనంగా జోడించి అమలు చేయాలని,రుణమాఫీ చేయాలని పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని,నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కాంట్రాక్టు విధానాన్ని నిషేధించాలని,ఔట్సోర్సింగ్,కాంట్రాక్ట్ వర్కర్స్ చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలన్నీ రక్షించుకోవాలని,అటవీ హక్కుల చట్టం 2006ను పటిష్టంగా అమలు చేయాలని,గ్రామీణ ఉపాధి పథకాన్ని 200 రోజులకు అమలు చేయాలని,రోజుకు రూ 600 లు ఇవ్వాలని వారన్నారు.కౌలు రైతులను గుర్తించి అన్ని పథకాలను వర్తింప చేసే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,పంటల బీమా పథకం అమలు చేయాలని,బీమా పథకం రైతులకు,కౌలు రైతులకు వర్తింపజేయాలని,పంట రుణమాఫీ చేయాలని,అధిక ధరలను తగ్గించి ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పరచాలని వారు అన్నారు.ఈ సమస్యల పరిష్కారం కై ఈ దేశంలో 500 జిల్లా కేంద్రాలలో ఎస్ కే యం,ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నాలు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తుందని అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరరావు,ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కుంజ కృష్ణ, నాయకులు ఎట్టి నరసింహారావు,వరకూటి వెంకట్రావు,నర్సింంహారావు,శ్రీను,వెంకటేష్ పాల్గొన్నారు.

# మున్నూరు కాపు వన భోజనాల సందడిలో అలరించిన సంస్కృతి కార్యక్రమాలు









**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) :** మున్నూరు కాపు వన సమారాధన మన భోజనాల కార్యక్రమంలో సంస్థ కార్యక్రమాలు కాపు కుల బాంధవులను అలరించాయి. నియోజకవర్గ గౌర అధ్యక్షులు అధ్యక్షులు అయిన దిండి గల రాజేందర్ పింగళి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాసపు వనభోజనాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కన్నుల పండుగగా ఎంతో ఆనందోత్సవాల మధ్య అంగరంగ వైభవంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు మున్నూరు కాపు హృదయాలను రంజింప చేశాయి చేశాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల జీతాలు పెంచాలి : టి యు సి ఐ





**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల జీతాలు పెంచాలని సెంట్రల్ ట్రేడ్ యూనియన్ ఇండియా టి యు సి ఐ అనుబంధ సంస్థ ప్రగతిశీల సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ దశల వారి పిలుపులో భాగంగా ఆదివారం ఇల్లందు డివిజన్ లో 12 డిపార్ట్మెంట్లలో దశల వారి పోరాటంకు సంబంధించిన కరపత్రములను ఆవిష్కరణ చేశారు. అనంతరం జెకె 5 ఓసి మేనేజర్, పులి పూర్ణచంద్రరావుకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు 7 సంవత్సరంలగ పెరుగకపో వడంవలన కార్మికులు దుర్భరమైన జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారంగా జీతాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జెకె సివిల్, డి బ్లాక్, 24 సివిక్, ఏరియా స్టోర్, జీఎం ఆఫీస్, రైల్వే సైడింగ్, గెస్ట్ హౌస్ పార్కు, సోలార్, హైటెక్ కాలనీ లలోకరపత్రాలు ఆవిష్కరిస్తూ టియుసిఐ ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు, పాయం,వెంకన్న, మల్లెల,వెంకటేశ్వర్లు,బ్రాంచి కార్యదర్శి కొత్తపల్లి రఘు మాట్లాడుతూ సింగరేణిలో పెనాల్టీలను రద్దు చేయాలని, రైల్వే సైడ్ లో పనిచేస్తున్న కార్మికులకు స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని, లాభాలలో వాటాలో మిగిలిపోయిన కార్మికులకు 5 వేల రూపాయలు, సోలార్ తదితర డిపార్ట్మెంట్ కార్మికులకు వెంటనే బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బ్రాంచి అధ్యక్షులు వెంకట భాయ్, రాష్ట్ర నాయకులు మూడు సంజీవ్, కన్వీనియన్స్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, రాజు,రెడ్డెబోయిన గోపి, షఫీ,ప్రేమ్, చంద్రమోహన్, సుమిత్ర, రామకృష్ణ, రాంబాబు యాకుబ్, అశోక్, హుస్సేన్, రాజేశ్వరి, విజయ, రవి బాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని





**సుజాతనగర్, (మేజర్ న్యూస్) –** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ద్వార నిర్వహించబడుతున్న సుజాతనగర్ మండలం లోని సుజాతనగర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడతూ, రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి బోనస్ ఇస్తూందని, బోనస్ పోందాలంటే తప్పని సరిగా ప్రభుత్వ నింబందనలను పాటించాలని తేలియజేసారు, అలాగే రైతులకు ఎక్కడ ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకొవాలని అధికారులకు ఆదేశాలు జారి చేశారు. అనంతరం సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకండా రైతులకు అందుబాటులో సహకార సంఘాల ద్వార ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించటం జరిగిందని, రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని కోరారు. ప్రభుత్వ మద్దతు దర “%ూ%” గ్రేడ్ కు రూ. 2320/- అలాగే “%జ%” గ్రేడ్ ధాన్యం నకు ప్రభుత్వ మద్దతు ధర రూ.2300/- లుగా ఉంటుందని ఇదికాక సన్నరకం ధాన్యంనకు ప్రభుత్వం అధనంగా రూ. 500/- క్వింటాకు బోనస్ ఇస్తూందని, రైతులు ధళారుల ప్రమేయం లేకుండా నేరుగా దగ్గరలోని కొనుగొలు కేంద్రాలలో ధాన్యం ను అమ్మి మద్దతు దరను పొందాలన్నారు. తప్పని సరిగా నిబందనల ప్రకారం ధాన్యం తేమ శాతం 17% లో ఉండే లాగ రైతులు జాగత్రలు తీసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో, ఎంపీ డీ ఓ, ఏ ఓ నర్మద, డీటీ నాగరాజు, వెంకటేశ్వరరావు, సీపీ ఐ పార్టీ జిల్లా కార్యధర్శి షాభీర్ పాషా, సొసైటి డైరెక్టర్ బండి అమృతరావు, పోటు వెంకటేశ్వర రావు, మానిటరింగ్ ఆఫీసర్ జయశ్రీ, భవాని రైస్ మిల్లు యజమాని కొండూరు రాజేంద్రప్రసాద్(పండు), సంఘ సెక్రటరి పండ్ల సారయ్య, రైతులు భూక్యా దాస్రు, కుమారి రవిందర, హమాలీ మేస్త్రి, రైతులు పాల్గోన్నారు.